The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. the Nizam's Dominions.

గోలకొండ పత్రిక

కోఠి పుబజారు హైదరాబాదు (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సంవత్సర చందా రూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, (Dn.) MONDAY 25-3-1935 107596	ప్రకటనలకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం|| ఫాల్గుణ బ|| ౭ సోమవారము ౩౦-౬-౪౪ ఫ. { సంచిక

ప్రశంసా పద్యములు

(శ్రీ శేషాద్రిరమణకవులు)

[illegible]

కుప్పుస్వామి గారి

ప్రశంసా పద్యములు

[illegible]

సదాశయ పరిణామము

అనువాదకర్త ఎం ఎస్ వీరయ్యగారు

శ్రీమత్ షైర్ అర్యారా సమ్రాడాముల కసేకసహ్ర వర్షము కలుక క్రాధా యుతుల పూర్వకము నను ఢిల్లీ హాయమను హస్తినాపురనగరమున దుర్గిలక తళాబ్దము న మొగలాయి బాదుషా లో ప్రసిద్ధి దిన షాహా జహాన్ చక్రవర్తి ప్రజల దనకన్న బిడ్డలవలె పోషించుచుండెను. ఒకనాడా చక్రవర్తి ఘుకయార్థ మరణ్యమున కరిగెను. వేట తమకంబున పకరమా పన బహుదూరముగినపిదప తనసైన్యము వెను వెంటవచ్చుచున్నదాయని చూచెను. అదిచాల వెనుకబడియున్నది.

మండువేసవి కాలము. మిట్టమధ్యాహ్నము. సహస్రకిరణుడు తనప్రచండకిరణజాలములచే ప్రపంచమంతటిని తపింపజేయుచుండెను. చక్రవర్తియని జాలివహింపనా! మాతతపహ జంబను తృష్ణచక్రవర్తిని సైతము పీడించినది. విపరీతమగుశ్రమ కతనానై పరిపరివిధముల పిచారాంతమానసుడయ్యెను. సమీపమందే జనపదము గాని, తెకర్షుకి, కూప, తటాకప్రదేశములుగాని నయనగోచరము గాలేదు. దైవికముగా నాకొవవమంతో కచ్చోట మాసలియగు గోపాలుడు తనగొఱ్ఱెల మేపుచుండెను. ఎండతాపము నసహింపక ఛాయాసమన్వితవటవిటపినీ కటుంబునతడు తనగొఱ్ఱెలనుమందగా జేర్చి కూర్చుండెను. షాజహాను వానిచెంతకేగి తడబడుచు మబరిక చేజలమొసగుమని సంజ్ఞగావించెను. ఆగోపాలునకు చక్రవర్తియని యెరింగుట మాత్రమైన తెలియదు. ధరించినవస్త్రములగాంచి యెవరోధనికుడగు పురుషుడు గాబోలునని తలచెను. తక్షణమే లవచెంతనున్న మృణ్మయపాత్రగైకొని యొకగొఱ్ఱెపాలుపిండి శుద్ధిగావించి రెండుదానిమ్మల విడికి పాత్రనిండుగా పాలవానుచెమిరేచవకొసగెను. అపాలుపానీయముల గోలి మిగులసంతుష్టిజెంది తనచొక్కాజేబునుండి సీసపుగలము గైకొని కాగితమొకటిమిదట పత్రమొందు వ్రాసి గొల్లనికొసఁగెను. దానిపయినేదియో వ్రాసి యతనితో నిట్లనియె ,,రాబోవుశుక్రవారము ఢిల్లీయందున్న ప్రాగ్వామందిరము [జామెమస్జిద్]లో నేను మధ్యాహ్నమందుండగలను. నాకీపత్రమును చూపుము. నీకొరెందు గ్రామముల గ్రామముల నొసగెదను.'' అనియాన్నపుము ఘోటకము నారోహించి వనము వడి యంతర్హితుడయ్యెను.

౨.

శుక్రవార మాగొల్లవాని స్వప్నతపథమునందున్నది నాడు తనమందతో వటవ్యరగాజల్లియజేరి తన గృహమునందలి భాగమున కంబళిచుంచి దాని పెనరపాల దత్తవటపత్రమతిజాగరూకతతో బెట్టి పెరటిలో నొక్కగొఱ్ఱెను వదలుచుండెను అకస్మికముగా నొకగొఱ్ఱె దృష్టియాపత్రముపై సోకి వెంటనే దానిని పొట్టబెట్టెను. తనపనిముగించి కంబళిపైనున్న పత్రమును గాంచగా నగపడనందున గొఱ్ఱె భుజింపవచ్చునను స్ఫురణగలిగి హాయవియచ్చి పరశు డై పెద్దకేక వేసి, ,,అహా గొఱ్ఱె రెండుగ్రామములు మ్రింగెను. అనిపలుకుచు, చిత్తభ్రంశము నందినటుల పరిభ్రమింపుచు, ఇంటిలోపలికిని బయటికిని తిరుగుచు నిస్పృహతొక్కువకోలేచందమున నుండెను. రెండుగ్రామములను గొఱ్ఱెమ్రింగెనను వాక్యమును పలుమారు నుచ్చరించుచు అరిగిపోవుచున్నయుండెను. బంధువులును, యిరుగుపొరుగువారలును నిలుచయూ దేహ వాక్యములచే విచారపూరితులైరి. ఎందులకిగినను, మైనపాల్యావాక్యముచెప్ప బత్యుత్తరములేదు. ఒకరు భూతా వేశముయి ఇదుకొని మెదలుచెదకనిము, పలువురు పల దెజగుల బలుకువారుగాని. యొవరును యథార్థవిషయము గ్రహింపలేరి చివరకొక ప్రసిద్ధగలమనుష్యుడొకడాతనిసమీపించి పరశు లనువాక్యములతోడ సామభూతిగలవాడై గోపాలునియాంతరంగిక రహస్యమును గ్రహించెను నిజముగుచు నితను ప్రకటించిన యాధీమంతుడతని దార్చి తనవెంటరమ్మని, మసీదులోనికి వెళ్లి ,,గొఱ్ఱె రెండుగ్రామములు మ్రింగె'' నని బిగ్గఱగా బలుకుమని ,,యొకరేనా బలు ఆక్ష్యమునర్పునుచు నరపాల నెస్సైపు దృష్టి బనరింపు నపనోదయమే దేవుడు.'' అని హితముగరెపెను.

౩.

నాడు శుక్రవారపు సాగ్ల జలుగుచన్నది ప్రార్థనామందిరము. వేలుసంగొల్లతో నాపురుషుడు ప్రవేశించెను. ఆ సందర్భమున సౌజహాను నేలుగ్గి జేవ్రుకి మొలవెట్టుచుండెను. మనపరెటుకొంగొల్లతన సాటబాలుడు నన్ని పత్రపుకాటే ప్రసిద్ధముగోడు చేసెను. ఆ టు చూచే గా నే సుఖపినసేనకు ద్రమునోపించు రాపు లేఖిషకుడతని ఇచ్చినదె యొకనోనుదిపించుమించు గొల్లతనిని నతని నీ విచారములో నకనోదినావిట్టు నృష్ణిగానించెను..... ,,ఎరుకగొప్పనకచరి లేనముద్రసామదంలో నవిరంచి హాస్యం మెట్లు కుగతం చెప్యు?'' న్నెహాతుడు వీరంద పొపరమేశ్వరని ధ్యానమొనర్చి యతని తమయభిష్టముల వర్తింపుచున్నారలు అని ప్రత్యుత్తరమొసంగెను. గొల్లనివిషయమాలకించి ,,వీరేమొకరియాచింప నేను వీరివద్యార్థింపవలసినదేమి? వీరందరెవరిని యాచింతురో యతని నేనేమకవల

యు వని తత్ మొక కేశేవి ఒకగధీరా పెహాసనివచ్చెదే నేగొఱ్ఱె మతు ఆనుచు చ్చిన తోవనే యాప్రదేశమునుండి పరుగిడెను వార యాలించినవిద షాహాజహాను చక్రవర్తి గొఱ్ఱె రెండుగ్రామము గొను వాక్యమును విన్నవాడు వున గోపాల పిలవ పెను కా యాగొడు కారాలేదు ఎ లోపడటిరి వేసారి అతనిని కానరైరి

౪

అయిదు దినిగోపుడటు దినిట్లు తిరిగితిరిగి పూర్వోక్తవటవృక్షము వడ వాసీనుడై ,,...... దేవుడా.....'' నెను ప్రార్థనమొనరింపుము అంటే నేనొలని వల్లవిపిల్ల చెమ్మెరల పోక్షదుకటుగనిముగించెను. స్వప్నముగల్గినది. దివ్యపురుషుడు పొడచూపెను. ఈవిధము గాబలికెను: ,,ఈభూరుహమూలములక్రింద సమృద్ధద్రవ్యము పూడ్వబడియున్నది. అతిదీసాత్తే కొప్పవ్రతిష్ఠపరిగ్రహింపుము'' కనులదెఱచి నలుగెలంకుల దృష్టిబరపెను యొకచోట నతికఠినములుకనిపించి గుంపులుగుంపులుగా నయనగోచరములైరి అదియద్ధరాత్రసమయము వారు మందమందస్వరముల మాట్లాడుచుండిరి వారింగాంచి చోరులనితలంచి, పాదములుపాలమందు పనితిథిమ ముజెల్లగించి పరిగ్రహింప నిచారవర్గము నామునకు—నిమ్ము నా? నేనొంటరిగానున్నాను. వీరనేకులు నష్టపిలలగ జంపగలరు. వీరిబారినుండి తప్పించుకొన్నను గ్రామముననసబు చెప్పుకొట్టుకున్నారు పనేతురా?'' అనితలపోయుచుండెను. తుదకొకదారి దాటొచించి తస్కరులను సంబోధించిపలికెను, ,,భ్రాతలారా! మీరందరు ఇచటకూర్చుండుటకు కారణమేమి? తస్కరులు—,,అయ్యా మేము బాటసారులము ఇంటికిపెవ్వుడు ట్రీసుచుంటిమి. నీకే మనభాగ్యముతో చిన్నమేము వెసలిపోగలము.'' వృద్ధగోపాలుడు ,,మీసంగతెల్ల గ్రహించితిని. మీరపరిసోదాపడిజేసి చంపుటకునిశ్చయించితిరి. ప్రియులగు సోదరులారా! ఇదన్యాయకృత్యము. ఇట్లు చేయుట ధర్మము గాదు. ఒకానొకప్పుడు పరమేశ్వరుని సాన్నిధ్యమునకేగవలెను. ఇచట ప్రతిమూపాపకృత్యమునకేమని యుత్తరవాము లగుదురు. మీకు ధనముగావలయునని యభిలాష గలిగినదందు మీరొకగొప్పధనమేక్షపయును జూపెదను. ఈ చెట్టువేర్లక్రింద తవ్వుడు. తనికొనుడు. ఇకయింద మనుదేశములనువాముడు. సేపులికతానొకస్థైపు ,,దేవుడుయింటికి స్వదిష్టి యిచ్చెనేని ఆకశోధము'' అనుచుపడగిదను.

౫.

ఒకతస్కరుడు ,,ఇతడెవరో మహాత్ముడుగా నగపడుచున్నాడు'' అనగోపాలుడు నెనెలిపతర్వాత పలికెను. రెండవవాడు ,,ఓహో! నితినినిగుఱుతింపలేదా! ఇతడే పరశుడు గొల్లవాడు. పదాయూవనమునందే గొఱ్ఱెల మేపుకొనుచు చెంతపల్లెయందుండును. కొన్నాళ్లనుండివీనికి చిత్త విభ్రమము గలిగినది. వెఱ్ఱిముఱ్ఱిమాటలాడును మహాపురుషుడుటకు నిలలాటనా! అపచ్చిపరశుని కొ! మావాత్సల్యముపలకన్నవుటనుండెదతస్కరుడు:—జగన్నాథా! దేవునిమహిమ అత్యాశ్చర్యకరము ఒకానొకప్పు డిగ్గులోట్ల వేశింప నిగ్గిందిల్లదేము నహించినది, వేతేనకమహాత్ముడు వాద్నిధిని తవ్వ నము గావించెను. వీరందరు గొప్పసాహసక్తులై పరిభ్యాతి వార్జించిరి. ఆశ్లేపరశునికి ప్రఖ్యాతిగల్గుటబ్బురమా!

రెండవవాడు.—కోగాకయిట్టి మార్గమెంత సుఖదాయకముగోచెను.

మూడవవాడు —షోడశులారా మీదేశ్ర్యమెవరచ్చించెదరా రకుచూచెదము అతడు నీ మనేవాదుని శ్రుతా? తేకమ సోఖశ్రుత్వరా?

చిట్టచివరకు దొంగలు మాట్లాడుకొని చెట్టుమూలక్రింద త్రవ్వమొదలిడిరి ఒక చుక్కమగలి తర్వాతనొకగొప్పభాండమొకటి దగ్గాన్పించెను లోభముతో వెక్కె భాండమునుపట్టుకొని పైకి వెలికిదెచ్చిరి భాండమున్నచ్చోట మును తీసిరి అందురూప్యములు స్వర్ణహారములకు మాలగా సర్పభృశ్చికసంతతి గోచరించినది. భయభ్రాంతిచేతస్కులై వెంటనే పఋమూసిరి. ఇపుడు పరశునినిందించినవానికి కోపమాగలేదు. ఈదుష్టుడు మిత్రభావముగనబరచి మనలనందఱను మట్టింపదలచెగదా. ఈవిషభాండమును వానియింట నేదార్చితిము అపుడు యతనికి దుర్వ్యయముకు ప్రతిఫలము గాంచును. అందరికియు కిబాగనిపించినది. అదేరాత్రి వృశ్చికాహిభరితభాండము పరశునిగోపాలునింటికి తీసికొనివెళ్లిరి.

౬.

సౌభాగ్యలక్ష్మి పరశునివరించినది. ఆనాడే యతని బంధువులు పరశునివెదకి గృహమునకుగొంపోయిరి. ఆరేయి వాగొల్లడు తనయింటనిద్రించి యుపుడే మేల్కాంచి ,,దేవుడుయింటికి వ్వవిప్పియిచ్చిన గాని పరిగ్రహింపను,'' అనుమంత్రముచ్చరింపుచుండెను. దొంగలు తస్కరులడవిదాటి యతనియింటిని సమీపించిరి. సమయమునకు వేచియుండి సందర్భము పారిముకా యింటికప్పు నైనెక్కి రంధ్రము గావించి భాండముము బోరగిలవేసిరి. పరశుడును అతనియాలుపిల్లలును దీర్ఘనిద్రచెందుచుండిరని యాతుంటరులతలపు. అయినవాతస్కరుల భావమాశ్చర్యము లొక్కపెట్టున కూలినది. అంతస్వర్ణనాణెములు, రూప్యములవర్షము కురిసెను. అంతనాపరశుడు సంతోషధ్యానముగావించి ,,భగవానుడా, నేనునిన్ను విధముగా నొసగుమనియేగదా! కోటినది. ఆంతనింటివారు మేల్కాంచిరి. ఇంటివారేనా! ఇకనుపొరుగువారాధ్యనికి జాగరితగాంచిరి. తస్కరులు విచారపూరితులై గృహోపరిభాగమునుండి యవతరించి యతనిపాదములవ్రాలి క్షమింపుమని ప్రార్థించిరి. తస్కరములిక ముందు గావింపమనిశపథమొనర్చిరి. ఈవార్త క్రమక్రమముగా చక్రవర్తి చెవిసోకినది. చేక్రవర్తి సభకు పరశుని పిలిపింపెను. ప్రభువుగారేయతని వాహ్వానించిన యున్నతాధికారు లెవరతని పోచ్చరింతురు? ఆదరమాానముప్రదర్శించిరి. మఱునాడుగొల్లపరశుడు అసానమున్నబవేశించి రారాజసాన్నిధ్యమున సమస్తవృత్తాంతమును నివేదించెను. సభ్యులను సభిలోనుండుయితర ప్రేక్షకులాదరాశ్చర్యచకితులైరి. సత్యసంధత్వము భగవంతునిపై విశ్వాసముంచుటకు ఫలమును కనులారగాంచిరి. సద్బుద్ధియు సత్సంకల్పుడగు చక్రవర్తి రెండుగ్రామముల నాబదశునికి జాగీరుగానొసగి తనవాగ్దానమును పూర్తి చేసెను. పరశుడుతనకుటుంబముతో నత్యంతానందమున కాలముగడిపెను. సదాశయపరిణామమున పరశుడు సుఖజీవియయ్యెను. దేవునిపై భారముంచి సత్సంకల్పమున ప్రవర్తించినజనుల యభీష్టముల నాతడే దీర్చును.

—

జాబులు

గొల్ల (యాదవు)ల అనుదానికి జవాబు

ఉత్తములు ఎప్పుడును పరులఔన్నత్యము నుజూచి సంతోషించుచుందురు. తమకుసంబంధములేని విషయములలో జోక్యముపుచ్చుకొని కాలహరణము చేయుట శిష్టులకు యోగ్యమైనపనికాదు. వారికట్టి విషయము అవలన నేమైననష్టముండిన యెడల ఎంతైనను పెంచవచ్చును, లాభనష్టములు రెండులేక వృథా ఉత్తరప్రత్యుత్తరములను పెంచుట బుద్ధిమంతుల లక్షణముకాదు.

శ్రీ. [illegible] గారు సురవారమునకు [illegible] పత్రికలో ప్రకటించిన [illegible] చాలసంతోషించితిని. అలేఖకులు తమకేంకను తామే సమాధానము వ్రాసుకొన్నారు కాబట్టి యాదవులనుకొను వారినుండి వేరేసమాధానము రావలసిన యావశ్యకము లేదు. కాబట్టియింతటితో యీవిషయము పెంచకవిరమించుట యుక్తమని విలేఖరితో మనవిచేసుకొనుచున్నాను.

ఇట్లు,
పోలా వీరమల్లయ్య యాదవ.

యాజ్ఞికులకు క్రొత్తరేట్లు

వన్నిఖానం లక్ష్మీనరసయ్యగారు

౧౬-౬-౧౩౫౦ ఫసలి

యాజ్ఞికుల దబాయింపుముష్టి, దక్షిణముష్టి, నవీనముష్టి నాగరికతముష్టి, నియోగిముష్టి, నిష్కారణముష్టి, వైదికముష్టి, శుభముష్టి, అశుభముష్టి, ఆకలిముష్టి యిట్లు ముష్టియుక్తి విధాలు అమల్లోవున్నాయి. అధికముగానేడు దబాయింపు ముష్టి వ్యాపించుచున్నది. అగ్రజులు స్వర్గమునకు తీసుకున్నట్లు లౌకికాది కర్మలయందు వివిధ సంభావనాదక్షిణలని పీడించి రాబట్టుబాబతులు యెల్లరకు విదితమే. ఇతరులు వేదము పఠించుట, వినుటకూడ తగదనుటచూచి తమకట్టుసాగదని వీరికి భయముకాబోలు! ప్రజలలో నానాటికి విద్యావికాసము పెంపొందుచున్నది. మహమ్మదీయులలో పెండ్లి గకీ భా[illegible]కి రేటునిర్ణయమున్నట్లు. హిందూజాతికికూడ ప్రతికార్యము నకు రేట్లు ఒక కమిటీవారు నిర్ణయించినమేలు. అందువలన ఆచారవ్యయముల లెక్కలు చూపించి, ప్రస్తుతము మీరు సుర్వ[illegible] [illegible]లకుచేయుచున్న ఖర్చులలో సార్థకభాగమైనను దేశోద్ధరణకు వినియోగించగలరు. మీయభిప్రాయములు పత్రికల వలన తెలుపవలెను. [illegible] భావించగలరు.

మనలో శుభాశుభకర్మలకు పౌరోహితులు క్రింద నిర్ణయింపబడిన రేట్లప్రకారము గైకొనెదరని బీదజనులకు గల కష్టములు తొలగిపోయి వారు తమతమకర్మలను చక్కగా నెరవేర్చుకొనగలిగినవారగుదురు.

సన	తిథ్యము	వివరముల తప్పిలు
రు ౧౩౪౦	రూ ౧౦	పెండ్లికి రోజంతకి సంభావన ఉభయపౌరోహితులకు కట్టుంబములకు, ఆహ్వానము వారికి తదితరులకు భోజనము పూర్తిచే ప్రతి కార్యమునకు కర్త అభిప్రాయమునొలదిగను.
౧౩౪౦	రూ ౧	గర్భాధానమునుండి సీమంతమువరకు.
౦౧౦౪	౧౦	జాతకర్మ, నామకరణ, పుణ్యాహవాచనములకు.
౧౩౪౦	౧౦	మృతిజెందినవారి దినాలకు
౦౬-౪	౨	మాసికమునకు
౦౪-౨-౪	౪	తద్దినములకు
౦౧౦౪	౨	వ్రతాములకు
౧౧౦౪	౨	దేవపూజలకు
౧౫౦౪	౧౨	శాంతులకు.
౧౩౦౪	౧	
౦౬-౪	౨	
౦౧౦౪	౧౨	

...ఈ పురోహితులు మనల అవిషయమున వివిధ [illegible] సంకల్పపుకారుకువారు చదివి యీవ [illegible] యుంటకై యింకొక ప్రకటన అవసరము [illegible] యుచున్నది. ఈప్రకటనద్వారలో తెలుపబడి పురోహితులు అవలంబించుచున్నయకర్తవ విధానమును బ్రాహ్మణేతరులు [illegible] యెంతెంతటీతము సానుభూతి వెల్లడించినంది తొలగించబడునను అనవిషయము వ్యక్తముచేయుచున్నాను. [illegible] తరువాత వివరించబడవచ్చునని తలంచబడుచు [illegible] పత్రి [illegible]

పండితకవి

గోలకొండపత్రిక చిరకాలముగ అటి బడిన కవులు [illegible] మరికొందఱు పండితకవులుగ [illegible] తమకాలితానిలా [illegible] చికొనుటయను [illegible] కారణమెందు [illegible] ఏమన? వారికి [illegible] [illegible] శాస్త్రపారంగతుడు. కొన్నిన సంచికలలో అట్టివారు కొందఱి యందదవపద్యములు వ్రాయజనదనియు కొరియాక్షయము. వారికొకవిన్నపము. కవిత నైసర్గిక ప్రజ్ఞావిలసితమైన చో సహృదయ హృదయరంజకము గా నుండునట్లు గాక బలాత్కారము గా వ్రాయబూనినరాదనియు, వచ్చినను మందారమముగాదనియు నెల్లరకుదెల్లము. పాండిత్యమును వీడి పద్దెముమరచింపబడ యున్నని గవిపండితులై కల్పనా కౌశలముచే భావాంబరవీధి విహరించిన నందరకు సంతసమే. కొన్నిసామ్యలంకారములను విద్యావాదముల మొదలగువారు వ్రాసిన రీతి వ్రాసినగవియనియు తెనుగు గాకవియని యనదగు లేని పనుం డనము గాదు. భావవాశక్తి యొందలిగి సహృదయరంజకము గా బద్ధముల వ్రాయగలిగినవారిని బండితుడనిన నేమి కవియనిన నేమి నోటు మాత్రముల వాలువా! పండితకర్మా మంత్రటము వవ్యర్థమా? తొల్లింటి లక్ష్యలక్షణముల నాశయించి తల్లక్రిందుగానో, మరేవిధముగానో వ్రాసిన నందు స్వపాండిత్యమేమున్నది? చక్కనియభిప్రాయముండిన బద్దెము పోయునని పించి తలలూపజేయునదియే కవిత్వమనబడేదితము. మేము నిర్జీవముగా వ్రాయుదుమా? యనగినిచిన నొక చిన్నమనవి. నిర్జీవముగా వ్రాసినను సజీవముగా వ్రాసినను ధారాశైవబైలిని వ్రాసిన నేబాగుండును. లేకపద్యమును తర్కముతోనో వ్యాకరణముతోనో వ్రాసి నారికేళపాకమున కుదాహరణము గానిచ్చిన సదభిప్రాయమున్నను దురభిప్రాయమున్నను నేయార్థమదావ గవితావధూటీమణిదైనములబడెదలనితమ్ముల, అది యట్లుండే. మనసంచికాకవులలో నొకరును, బాల్యమునందు గురు సాన్నిధ్యమున రఘువంశాది మహాకావ్యముల జదువనినారును నైన కీ॥శే॥ బ్రహ్మశ్రీ కురిమెళ్ల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు శ్రీరంగాపురం] స్వైరిణీవిలాసమునకులతో గొన్ని శ్లోకములను వ్రాసియున్నారు. వారిభావోద్రేకము న్యాయాదిశాస్త్రముల కలభ్యమనుటనిక్కము, వారికి భావకల్పకశిరోమణి! యను బిరుద మొందుటకలను సంచికా ప్రకటిత స్వైరిణీవిలాసము కొక నింకమగొన్ని కృషుల శ్లోకములు పద్యములును గలవు. వానిజదకించిన వారు భావకల్పకశిరోమణులనియు పదప్రయోగములజాచిన వైయాకరణులనియు వచకతప్పదు. ఇట్టివారు మరిక్కొందరుగలరు వారందరును బండితులుగారనుట సాహసము. ఇక బండితకవియన్న నెట్టివాడో కొన్ని శ్లోకములలో పద్యములలో సంచికాకవులకన్న విలక్షణము గా వ్రాసిన నవి హృదయానందకరములైనచో బండితకవికి గండపెండేరాది బిరుదముద్రలనిచ్చి గజోత్సవమును జేయరా? అట్టి బహుమానము వారికవసరములేదనిన మనదౌర్భాగ్యమనియో వారి యదృష్టమని యనుకొనవలెను. సంచికాకవులు చెప్పుకొనుటకు సిద్ధమగుదురా? పండితుల వ్యాకరణగ్రంథము లభించినంతమాత్రాన కవి కాకపోడు. నిష్కారణము గా ఇతరులను నిందించిన కవులు [illegible] ధర్మము [illegible] మనసంచికాకవులు [illegible]. మా [illegible] కవిలోకమునకు ఖ్యాతిని పొందింపవలెను. చిన్నవాడైనను కాలక్రమమున కన్నెగాంచునను సదభిప్రాయమున బుతికొధ పతులుచేసినమహోద్యమము ప్రశంసనీయము. ఇట్టితరి సంచికాకవులు కవులుగారనియు బండితులుగారనియు దానమేమాందుకెరగేదనియు చెప్పుకొనుట బాడితీకవిలక్షణమయి యుండునో? వీరియెట్లున్నను సంస్కృతాంధ్రములన్న సనములేయనికలయున స్వయమాహ్లకలమాములమాని చిన్నవారికి ప్రకృతి కాలయోగ్యములగు భావములు శైలి యలవడునట్లు గావించి వారియు విశ్వజనీనపటాలకైవిలపెల్లిన నందరకుసంతసము. లోకమునకు క్షేమము. సర్వసమతపండితులకొక తలమానికమైన సుబోధిని సుల్పజ్ఞులకులంపు. ఈవ్యాసము వ్యక్తినుద్దేశించి వ్రాసినది కాదు. వైపవాదమునిందమ దలనూపినట్లుగని వ్రాసితిని గాన సహృదయులు మన్నింతురుగాక.

ఇట్లు
కే. వెంకటనరసింహాశాస్త్రి.

ఖమ్మం సభల తర్వాత అస్పృశ్యుల స్థితి

మ. రా. రా. శ్రీ

గోలకొండపత్రికా సంపాదకులకు,

ఆర్యా:

ఇటీవల ఖమ్మంమెట్టులో జరిగిన ఆంధ్రమహాసభ జరిగినపాటినుంచి మాజాతివా రెటువోచనుంటున్నారు. గోడదెబ్బలు చెంపదెబ్బలు [illegible] కాలము గడుపుచున్నారు. లోంది లో ప్రాణమున్నంతవరకు జీవసముద్రములో మునుకలువేయుచున్నారము, మాఓపిక మమ్మురక్షించుచున్నది. రక్షించినను, రక్షించగలదు. ఇక నైనను దేశాభిమానులు మాయందు దయదలచి ప్రతితాలూకాయందు పాఠశాలలు, హాస్టళ్ళు, వైద్యశాలలు స్థాపించుటకు తమ స్వంత ప్రయత్నముచేయగలరని నమ్మకము గలిగియున్న మమ్ము [illegible] [illegible] వేడుకొనుచున్నాను.

ఇట్లు విధేయుడు
ప్రెసిడెంటు
ఖమ్మంమెట్టు
[illegible]
వస్నల సంకట్లు సభ

జిల్లాల వార్తలు

*శ్రీ వర్ణాశ్రమ ధర్మోద్ధారక సభ

ఖమ్మం

ఖమ్మంలో యీసంస్థను స్థాపించి కొలదిరోజులైనను పని చురుకుగా జరుగుచున్నందులకెంతయు సంతసించవలయును. ఈసభను స్థాపించుటలో ఎక్కువశ్రద్ధను తీసికొనినవారిలో నొకరగు మ. రా. శ్రీ. కలవల రాజారామారావుగారు అటస్థంగా వున్నమ రా. శ్రీ. వేముగంటి రామకృష్ణారావుగారు ౨౭-౬-౪౪ తేదీన ఖమ్మంమెట్ సబుకోర్టుయొక్క జవాబు మాకు సబుసాహెబ్‌గారితో ఇకముందునుండి ఎకోలతుచేయ్యి"మని ఘంటాపథముగా చెప్పి వెళ్లిరట. ఇప్పుడుకట్టుచేయు అన్యాయపు చర్యకు మదితలంచుకొని గృహస్థాశధర్మను ధర్మశాస్త్రరీత్యా నెరవేర్చుకలంగులకు కొబోలు వకాలతును రాజీనామాయిచ్చినది. ఇది చాలాసంతోషమైనవిషయము. ఈలాగనే సభలోగల సభ్యులందరు తమతమ వకాలతులకు రాజీనామాయిచ్చి బ్రహ్మత్వాన్ని నిలుపబెట్టుదురని నమ్ముచున్నాను. రాజేశ్వరగారల త్యాగమునకు కృతజ్ఞులము.

ఇట్లు
న్యాయవాది.

హనుమకొండ జిల్లా అదాలతు

ప్రకటన

"వకీళ్లగదిలో కక్షిదారులు, సాక్షులు మొదలగు న్యాయవాదేతరులు కూర్చుండుటైన అవసరముగా కూర్చొనరాదను.
స. కార్యదర్శి"

నేను వెళ్లినరకుటుటాగునొక ప్రకటనవ్రాసి గోడకుకొట్టియున్నది. ఇది మాడవారినికెంతయు సంతసముకలిగినది. ఎంటికన వకీలుకులగౌరవము కాపాడుచున్నందులకు.

ఇట్లు
[విలేఖరి]

బాణాపురం గ్రంథాలయ

పునరుద్ధరణ

ఖమ్మంతా॥ బాణాపురం హరిహరాంజనాణి ఆంధ్ర గ్రంథాలయము యిదివరకు మ. రా. గంధ్లూరు వెంకటజోగారావు దేశపాండ్యగారివల్ల స్థాపించబడి తదనంతరము ఏకారణము వల్లనో అంతరాయము కలిగినది. ప్రస్తుతము నాసోదరులగువారు కొంతమంది యీగ్రంథాలయము పునరుద్ధరణ చేయతలచి స్థానికులగు మ. రా. రా. గంధ్లూరు వెంకట రంగారావు సోదరులగు హన్మంతరావు కొమారులగు లక్ష్మీనారాయణరావుగార్లకు ఉత్సాహం కలిగించి యీభావనామసంవత్సర మాఘశుద్ధమందు గ్రంథాలయపునరుద్ధరణ చేయుటకు స్థానికవాసవ్యులు యింకొకొంతమంది ఆంధ్రగాసారాలయములో సమావేశమయి గ్రంథాలయము యిక్కడినుండి జయప్రదముగా నడువగలందులకు మ. రా. గంధ్లూరు వెంకటజోగారావు దేశపాండ్యగారిని అధ్యక్షులుగాను, గంధ్లూరు వెంకటరంగారావు, హన్మంతరావుగార్లను ఉపాధ్యక్షులుగను గంధ్లూరు లక్ష్మీనారాయణరావుగారిని కార్యదర్శిగాను, జామిత్రలుకోపూరి చంద్రయ్య చౌదరిగారిని సహాకార్యదర్శిగను ఎన్నుకొని గ్రంథాలయము పునరుద్ధరణచేసినారు. ఇప్పటివరకు వాడదనున్న గ్రంథములపట్టీ దాఖలా గ్రంథాలయములో ౨౦౦ గ్రంథములుమాత్రమే వున్నవి. గ్రంథాలయమునకు వరకు ౨౦౦ గ్రంథములుమాత్రము వున్నవి. గ్రంథాలయమునకు వచ్చు పత్రికలు (౧) గోలకొండ (౨) కృష్ణ (౩) భక్తిసంజీవని (౪) రయ్యతు (౫) గ్రంథాలయసర్వస్వము (౬) చిత్రగుప్త (౭) ప్రజామిత్ర (౮) గృహలక్ష్మి పత్రికలు వచ్చుచున్నవి.

ఇట్లు
వనం శ్రీరంగరావు

---

* శ్రీ వర్ణాశ్రమ ధర్మ ప్రభావము ప్రారంభోత్సవము ముద్రణ చేయబడెను.

మందడపల్లి గ్రంథాలయ స్థాపన

విద్యయనునది ప్రకృతమనుజుల సత్కర్మమార్గముల నారయుటకును, వివేకము లలవరచుకొనుటకును, జ్ఞానము సాధించుటకును, భగవంతుని ప్రార్థించుటకును, ఆనందమనుభవించుటకును, ముక్తి నిబడయుటకును తగినది. ప్రతివారలకును కామధేనువువలె కోరినకోర్కెలిచ్చి సర్వవిధముల తోడ్పడునదిగా నుండునట్లు మహోన్నతమైనది.

మానవులైజన్మించినందులకు చతుర్విధ పురుషార్థముల బడయునట్లు మహర్షులాదిగ పూర్వులు మిగుల విద్యనభ్యసించి జ్ఞానవంతులై మనలోని దయ, భక్తి, ధర్మము, అహింస, సత్యము, శీలము మొదలగు సుగుణముల బోధించు కొన్ని ధర్మశాస్త్రాదిగ్రంథరత్నంబుల రచించియుండిరి. పాండిత్యప్రకర్ష చేకొంద కవులు శృంగారాద్యది ప్రబంధములను, మరికొందరు అనేక నవలలు నాటకములు యిప్పటికినిరచించుచుండిరి. వ్యావహారికములకు ముఖ్యావసరములగు శాస్త్ర గ్రంథములు, రాజ్యాంగశాస్త్రములు, దేశచరిత్రలు పెక్కులుగ రచింపబడుచున్నవి.

వీటినిపరిశీలించుటకన్న తగినవిద్యలేనిది నిరుపయోగము. ఇట్టిమహత్తరమైనవిద్య మన బాలబాలికలకు మంచికట్టు బాట్లతో చిన్నవయస్సునందే ప్రారంభించి పాఠశాలయందు నేర్పించుచుండుట మనకుముఖ్యావసరము. "విద్యా విహీన పశు:" అనువాక్కుకుచే విద్యలేనివారు పశుప్రాయులని చెప్పబడియున్నదిగదా. ఇప్పటివరకు పట్టణములందు పలుచోట్ల గ్రామములందు కొలదిగను పాఠశాలలయందలి యుపాధ్యాయులందరు విద్యయందు దక్షతగలిగి విద్యావ్యాపకమునకెంతకును గా పాటుపడవలసియున్నది.

పిల్లలకు పాఠశాలయెట్లుపయోగమో పెద్దలకు భాషానిలయములట్లుపయోగించును. ఏగ్రంథమునైనను విమర్శించ నపేక్షించువారలలో చాలవరకు పుస్తకములు తెప్పించుకొనవకాశము లేనట్టిపేదలుండుటయు అట్టివారలకు తగుసదుపాయములేక గ్రంథరక్షణమందు త్సాహమంతరించి తుదకు భాషాజ్ఞానము లేకపోవుట చాలవరకు తటస్థించినది. ఇట్టి కొరంత దీర్చుటకు ప్రపంచము మొత్తముమీద ఇన్నిదేశములందును సమర్థులగువారలచే పెక్కుగ్రంథాలయములేర్పడియున్నవి. గాని యీప్రాంతములందుమాత్రము వీటిగ్రంథాలయములు అసంఖ్యాకముగా లేవు. అయినను సత్యగుణప్రధానులును, భాషాకోవిదులును, మహాదాతలును, ప్రజలను ప్రేమతో పరిపాలించుచున్న ప్రభువుల సంస్థానమువందు ఇప్పటికిని అశ్వారావుపేట, కుకునూరు, రుద్రకోట గ్రామములందు అక్కడక్కడ భాషాభిమానులౌదార్యముల సహాయముచే భాషానిలయములేర్పడి చక్కగా పోషింపబడుచు భాషాభివృద్ధి కొందుచున్నవి.

నేటికి గ్రామస్థుల పురాకృత శుభదాయకమైన ఇక్కడి గ్రంథాలయము స్థాపింపబడుట ఎంతయుసుకృతము. ఈ గ్రంథాలయమేర్పరచ సమస్తవిధముల తోడ్పడిన, యీపంచాయతీ పాఠశాలపరీక్షక పదవియందుండి సర్వదా భాషాసేవయొనరించుచున్న మహారాజశ్రీ కొత్తపల్లి వేంకటరామలక్ష్మీనారాయణశర్మగారికి పైనిలయము ప్రారంభించుటకు వలయుసౌకర్యముల నన్నిటినిజేసి తమమందిరమునందునిరాటంకము కార్యక్రమము జరిగించుటకు తోడ్పడిన మ. రా. శ్రీ పానుగంటి వెంకటశేషగిరిరావుగారికిని, వీరి సోదరులకును మనమెంతయు కృతజ్ఞులము. సంస్థానములోని ప్రజలవిద్యావ్యాపకమునకు తోడ్పడుచున్న ప్రభువులకును, శ్రీ శ్రీవారికార్యదర్శులకును, ఆయురారోగ్యైశ్వర్యంబు లొసంగ పరమాత్మని ప్రార్థించుచున్నాను. ఈ భాషానిలయముయొక్క అభివృద్ధికి ఎల్లరు సహాయపడెదరుగాక.

మందడపల్లి అశ్వారావుపేట పోష్టు వయా ఖమ్మం, యస్ యస్ ఆర్ రైలు	}	ఇట్లు భాషాసేవకుడు [illegible] కార్యదర్శి

నిమ్నజాత్యుద్ధరణ

ఖమ్మం:—

శ్రీయుత పీసపాటి సన్యాసి పంతులుగారు ఖమ్మమునకు వచ్చి తమకులము వారిని [illegible] శ్రీ కృషి చేయుచున్నారు. పాఠశాలనొకదానిని స్థాపించ దలచినారు. ప్రస్తుతము మారుమందిని వ్యాప్తులు చదువుకొనుటకు సిద్ధమైనారు. ఇదికాక ఆవలుగురు పిల్లలతోనున్న సర్కారీపాఠశాలకే ఈపిల్లలనుపు క్రయమునకు సిద్ధముగా నున్నారు. వీరిపలుకలకై ఆంధ్రమహాసభ ఆహ్వానసంఘము లలో కొందరు చందాలువేసుకొని సుమారు [illegible] పలకల [illegible] కనుచాలా [illegible] పుస్తకములు అవసరము [illegible] భిమా మన నెరవేరు [illegible]

ఇట్లు
విలే

లోకల్‌ఫండు దేశీయ ధర్మవైద్యశాల

కుకునూరు

(స్వకీయ విలేఖరి)

ఈప్రాంత పేదసాదల మహదుపకారముగా నుండునట్లు తలంచి సంస్థానప్రభువులును, లోకల్‌ఫండువారును, ఒకధర్మవైద్యశాలను మంజూరుచేయించి ప్రజలకృతజ్ఞతకు పాత్రులైరి. ౨౫-౬-౪౪ తేదీన ఈవైద్యశాల ప్రారంభము చేయబడెను. అఖిలభారత ఆయుర్వేద వైద్య విద్యాసమ్మేళనము వారి పెక్కుపట్టములనుబడసినట్టియు రాజమండ్రి మునిసిపల్ ఆయుర్వేద వైద్యశాలయందు కొంతకాలము పనిచేసినట్టియు ఆయుర్వేదాచార్య శ్రీయుత కొక్కొండ సుబ్బారావుగారు యిక్కడ వైద్యులుగా నియమింపబడిరి. వీరు ధన్వంతరిపూజగావించి సదస్యుల తాంబూలఫలహారాదులచే సత్కరించిరి. ఈసంస్థానపాఠశాలల నిరీక్షకులగు శ్రీ కొ. వెం. రా. ల. నా. శర్మగారు. ఈవైద్యశాల స్థాపనకు ఎట్టిప్రయత్నములు జరిగినదియు, ప్రభుత్వమువారి యౌదార్యమును గురించియు, ముచ్చటించిరి. ప్రతిదినము రోగులువచ్చి ఔషధములతీసికొనిపోవుచున్నారు. ఈవైద్యశాల అభివృద్ధిగాంచునట్లు ప్రభువులును ప్రజలును తోడ్పడెదరుగాక!

బాట్‌మెంటర్ కోర్టు

మొన్నటిరోజున యిక్కడక్రొత్తగా బాట్‌మెంటర్ కోర్టు ఏర్పాటుచేయబడినది. అనుదినము యువకులుదీన్యారులు యిందు పాల్గొనుచున్నారు. శరీరవ్యాయామమునకును, మనస్సునకుత్సాహము కలిగించుటకును ఇదియొక సాధనముగానున్నది. దీనికంతకు గ్రామప్రముఖులు శ్రీయుత కోటాను అప్పారావుగారు ముఖ్యకారకులు.

ఖమ్మముమెట్టు ఆదిమాంధ్ర బాలికా సంఘము

(విలేఖరి)

ఖమ్మంమెట్టు, ౧-౭-౧౯౪౪.

ఈఖమ్మముమెట్టులోని ఆదిమాంధ్రులలో చాలా పనులు దాగియున్న విశేషపూర్వము నుంచి వీరు మంచిపేరుగలవారు, వీరులుగా పనులుచేసి ఇనాములుపొందిన రాజభక్తులు అపకారము నకులక్కరకువచ్చెడు వారలు. ఇంకను తొలుత చాదరిగార్లు నివసించు ముఖ్యస్థలము.

కాని బాలికలకువిద్యగరపకుండుట చాల విచారమైన సంగతి. అయినను సర్కారువారు ఒక ఇష్టమైనపాఠశాల స్థాపించినారు. ఉపాధ్యాయుడు మాలజాతికి చెందినవాడు. నెలకి పదిరూపాయల సహాయము పొందుచున్నాడు, యీయన వరెండుకొళ్లురూపాయంటిని. ఆయనకహమ్మండి పల్లలకు విద్యనేర్పగలడుకొని ఇంటింటదిరిగి పిల్లలపనుహాశ్చన ౧౫౦ మంది పిల్లలుచేయుదురు. కనీసము ౧౦౦విద్యార్థులు హాజరయ్యుందురు. కావున తద్విషయమైన కులనాయకులు ప్రబల ప్రయత్నములు జేయుచున్నారు.

ధర్మదాతలిచ్చు ధనముతో కొన్ని రాతిపలకలు కొని తెచ్చియిచ్చినారు. యింకాచాలా కావలయును. పుస్తకములకైగూడ బిక్షమెత్తుచున్న వారలు.

ఇందుతోపాటు వొకభజనమండలిగూడ ౫౦మంది బాలురతో స్థాపించబడినది. దానికి "ప్రహ్లాదభజనమండలి, ఖమ్మముమెట్టు" యని నామకరణము చేయనైనది.

యీజాతివారలు కాయకష్టమునంద్రవీణులు, ఇటుక రోడ్లుటయందు, కొల్పితయ్యారుచేయుటయు, సున్నముగా [illegible] లహారించి దీర్ఘాయుష్యము మంచిపనితనముగలవారు [illegible] లకు అలంకారముసు స్వర్ణిల్ల ముకస్థారితము ఇతరుల పా[illegible] రు. అక్క [illegible] సన్మానొక దానినిపి [illegible] ఖమ్మం తగిన మటక [illegible] ములో పేలుగ [illegible] గలిగియుందురు

మిర్యాలగూడెం రైతుల ఆందోళన

(ఒక విలేఖరి)

అధికారులు

ఇచటి మువ్వంతాలూకు దారుగారును, తహశీలుదారుగారున్ను, బందోబస్తుకేయునిందుకు నేడే వెడలినారు. వీరలస్థానమున క్రొత్త అధికారులు ఇంకను రాలేదు. తహశీలుదారు బంది అవ్వుచున్నది.

స్థానిక గ్రంథాలయము నిద్రావస్థలోనున్నది. దానిని పునరుద్ధరించువారలు లేరు. వర్తక సంఘము వారి అభిమానముచే ఏదోవిధముగ ౨ సంవత్సరములనుండి తీవించకలిగినది.

పంటలు

ఈగ్రామమందేగాక తాలూకా అంతటనువర్షపంటలు సక్రమముగా ఫలించలేదు. వ్యాసంగివరి పైరులు పూర్తిగా నాశనమాయినవి. పూర్తిగసిరు పువాపంచినది. పశువులకు త్రాగుటకు నీరు దొరకుటలేదు. మేతకూడ దొరకుట కష్టమాయినది. భవిష్యత్తు ఎట్లుజరుగనున్నదో దైవమునకు తెలియును. ప్రభుత్వమువారు త్వరగా శ్రద్ధవహించిననేగాని రైతులుబ్రతుకజాలరు. స్వాతికార్తి అంత్యమునుండి వర్షములులేవు. చెరువులలో నీరులేదు.

నల్లగొండజిల్లాఅంతటను జేరుబావులీల సమస్యచాలక అవసరముకలిగించుచున్నది. బీదలు దిక్కులేక విలపించుచున్నారు. గత జమాబందీలోనేరు, ౩౦౦౦౦ లకు మించినదండుగ మిర్యాలగూడెము తాలూకాపైపడినదనియు, యీసారియీ జిల్లాపై యెంతకూలనున్నదో యనియు భయము వ్యాపించియున్నది.

భజన సమాజ స్థాపన

(ఒకవిలేఖరి)

కమలాపురం; ౧౨-౯-౧౩౪౪

ఖమ్మంతాలూకాలో జేరినకమలాపురమను గ్రామములో నవదక్షిరాంరావుగారి సోదరుడగు వెంకటేశ్వరరావుగారు భజనసమాజము నొకదానిని స్థాపించినారు. ఆగ్రామములోనునుండు శ్రీఆంజనేయస్వామి దేవళములో ఆసమాజ సభ్యులందరు ప్రతిరోజు ౭ గం॥ అహోరాత్రభజన చేయుచున్నారు.

స్థానిక వార్తలు

కావలెను

బేగంపేటలో మాయొక్క కన్యాగురుకుల్ విద్యార్థినీపాఠశాలకు ఒకఉపాధ్యాయిని అవసరముముఖ్యముగ హిందీ ఇంగ్లీషు గణితములలో ప్రావీణ్యముకలదియుండవలెను. శక్తియుతులు క్రిందిఅడ్రస్‌కు దరఖాస్తుపంపుకొనుడు.

తారాదేవి.
ముంతెజిమా, కన్యాగురుకుల్, బేగంపేట్,
భాగ్యనగర్
హైద్రాబాద్ [దక్కన్]

సుంకపుశాఖవారి మరియొక ప్రకటన

(విలేఖరి)

సుంకపుశాఖలో యిపుడు క్యాయకర్తవముగూర్చి ప్రయత్నములుచేయబడుచున్న సమాచారము అందరికిని తెలిసినదేకదా! ఈవ్యయకరనకై కొందరుఉద్యోగులను తొలగించినయెడల యీనియుద్యోగపు రోజులలో చాలకష్టమగునని పత్రికలువిమర్శించియుండినవి. అందుపై సుంకపుశాఖవారు యిదివరకొకసమాధానమిచ్చియుండిరి. మరల అవిషయముప విభిధపత్రికలలోనచ్చిన విమర్శలను సుంకపుశాఖవారు చదివి యీవిషయము విజ్ఞప్తిలిస్పష్టముచేయుటకై యింకొకప్రకటన అవసరమనితలంచినట్లు తెలియుచున్నది. ఈప్రకటనత్వరలో వెలువడనున్నది. సుంకపుశాఖవారు అవలంబించుచున్నవ్యయకర్తన విధానముకలన యెంతమందిద్యోగులు దీనికి మిగులును, యెంతెంతజీతములవారు యెంతెంతమంది తొలగించబడుదురు అనువిషయములు యీప్రకటనలో వివరించబడవచ్చునని ఊహించబడుచున్నది.

మ. ఘ. వ. ప్రభువుగారి ప్రయాణము

శ్రీశ్రీశ్రీ నిజాంప్రభువుగారు అర్దిబెహిస్తు ౧౩౪౪ శుక్రవారము నాటి ఉదయమున కాచిగూడా స్టేషనులో రైలెక్కి ఔరంగాబాదుజిల్లాకు వెళ్లినారనియు, తర్దీ ౩౧ అర్దీబెహిస్తు ౧౩౪౪రోజు హైద్రాబాదు నగరమునకు విచ్చేయుదురనియు తెలియుచున్నది.

యువరాణిగారి ప్రయాణమాగుట

శ్రీ యువరాణియగు దుర్రె షహ్వార్ దుర్దానా బేగంసాహిబాగారు ౧౬ అర్దిబెహిస్తు ౧౩౪౪ సాయంత్రము ప్రయాణముచేసెదరని తెలియుచున్నది.

హైద్రాబాదు ఉన్నతన్యాయస్థాన ప్రధానన్యాయమూర్తులగు నవాబు మిర్జా యార్జంగ్ బహద్దర్ గారు ౧౫ అర్దిబెహిస్తు ౧౩౪౪నాడు బొంబాయినుండి తిరిగి హైద్రాబాదు విచ్చేసెదరని తెలియుచున్నది.

కర్నల్ హెచ్ ఆరెంజ్ గారు హైద్రాబాద్ బ్రాడ్‌కాస్టింగ్ స్టేషనుయొక్క కార్యక్రమములోగా నైజాంప్రభువుగారి ఆతిథిగాచేరియుండిరి. వారు ౧౬ అర్దిబెహిస్తు సాయంత్రము రైలుబండిద్వారా పెషావరు వెళ్లినారని తెలియుచున్నది.

పావన్నపేట రాణిగారిభవనమున విందు

పావన్నపేట సంస్థాన మహారాణిగారి పుత్రీరత్నముయొక్క వివాహమహోత్సవసందర్భమున ౨౭ మార్చి ౧౯౩౫ ఆదివారమురోజున బేగంపేటలో లక్ష్మీవిలాస్‌భవనమందు ప్రభుత్వపు గొప్పఉద్యోగస్థులకు న్యాయవాదులకు జమీందార్లకు, వాణిజ్యదార్లకు యింకను యితరగొప్పవారికి విందు గావించగబడెను.

శోకసభ

౧౩ ఖుర్దాదు ౧౩౪౪ఫ. సోమవారమునాడు సాయంత్రము ౫ గంటలవేళ ఎక్సెల్సియరు థియేటరు హాలులో కీ. శే. రాజాబహదూర్ రాయ్ బన్సీలాలు బహదరుగారిమరణమునుగూర్చి హైదరాబాదు సికింద్రాబాదు పౌరులపక్షమున బహిరంగసభ జరుపబడెను. ఈసభనగరములో ౧,౨వ సంస్థలతరఫున సమావేశపరుపబడినది నవాబు అమీనుయార్జంగుబహద్దరు అధ్యక్షతవహించుట కంగీకరించియుండిరి కాని అనారోగ్యకారణమువలన వారురాజాలకు సందేశముపంపిరి, దానిలో రాజాబహదరుగారి యోగ్యతావిశేషములు వర్ణింపబడినవి. అధ్యక్షత నవాబు ఫఖ్రుద్దీన్ నవాజ్ జంగు బహద్దరు (మోతిమహల్‌ప్యాలెస్)గారు వహించిరి. శ్రీయుతులు కాశీనాథరావు వైద్య ఎం. ఏ. ఎల్ ఎల్. బి, వామనరావు, రామచంద్రనాయకు రామకిషను పర్షాదులు కీర్తిశేషుని గుణగణములను వర్ణించి వారియాత్మకు శాంతిని వారికుటుంబమునకు సమాధానమును ప్రసాదింప భగవంతుని ప్రార్థించుచు తీర్మానమును బలపరచిరి. ఇద్దరుకవుల ఉర్దూ హిందీభాషలలో రాజా బహద్దరుగారొనర్చిన పరోపకారకార్యములను వివరించుచు గీతముపాడిరి. వానిఅచ్చుప్రతులను పంచిపెట్టిరి. గొప్పవారిచాలమంది సభనలంకరించియుండిరి. తీర్మానము కీర్తిశేషునికుమారులకు పంపుటకు అధ్యక్షునకధికారమీయబడినది. వీరిస్మారకనిధియొకటి ఏర్పరుపబడును.

మ. ఘ. వ. నిజాంసంస్థానపురైల్వే

ప్రకటన

౧౯౩౫ వ సం॥పు మొహర్రం సెలవులు

మొహర్రం సెలవులలో మ.ఘ.వ. నిజాంసంస్థానపు రైల్వేమార్గములో ప్రయాణముచేయువారికి పోనురాను ఉపయోగించు మొదటి, రెండవ, మూడవతరగతుల టిక్కెట్లుతక్కువ ఛార్జీలకు ౧౯౩౫ ఏప్రిలు ౨వ తేది మంగళవారమునుండి ౧౯౩౫ ఏప్రిలు ౧౬ వ తేది మంగళవారమువరకు, రెండురోజులను కలుపుకొని, యివ్వబడును.

ఈరిటర్ను టిక్కెట్లు కొన్నవారు ౧౯౩౫ ఏప్రిలు ౨౨వ తేదిలోగా తిరిగివచ్చు ప్రయాణమునుముగించవలెను.

ఛార్జీలు మరతులు

మొదటి, రెండవతరగతులు	ఒకప్రయాణమునకగు ఛార్జీయు, యింకను అదనముగా అందులో మూడవవంతున్ను
అన్నిబండ్లలోను మూడవతరగతి	ఒకప్రయాణమునకగు ఛార్జీయు, యింకను అదనముగాఅందులో ముప్పాతికవంతున్ను

ఛార్జిమొత్తము అధమపక్షము క్రిందిమొత్తమైన నుండవలెను:—

	రూ. అ. పై
మొదటితరగతి	౧౬--౧౩--౦
రెండవతరగతి	౮-- ౭--౦
మూడవతరగతి	౩-- ౩--౦

౨. ఈరిటర్ను టిక్కెట్లుగలవారు పోవునపుడుగాని వచ్చునపుడుగాని మధ్యలో యెన్నిస్టేషనులలో నైనను దిగవచ్చును, అయితే ఒకట్రైనులో ఒకదిక్కున ఒకసారికంటె యెక్కువసారులు ప్రయాణముచేయరాదు. టిక్కెట్టుజారీచేయబడిన తేదినాడే పోదలచినచోటికి బయలు దేరిపోవలెను.

౩. ముందుగాస్థలమును అట్టిపెట్టి యుంచుకొనగోరినచో, అట్టిస్థలమున్నచో, ఒక్కొక్కస్థానమునకు తగ్గింపుఛార్జి పూర్తిగా చెల్లించబడినయెడల యీతగ్గింపు ఛార్జి రిటర్నుటిక్కెట్లు యీయబడును.

౪. ఈటిక్కెట్లుయిచ్చిన తర్వాత ఎట్టిపరిస్థితులలోగూడ మరల వాపసుతీసికొని వాటిఛార్జి వాపసుయివ్వబడ నేరదు. మామూలిఛార్జిప్రకారము లెక్కవేసినచో వచ్చుమొత్తమును ఛార్జీచేసినను గూడ, యీతగ్గింపుఛార్జి టిక్కెట్ల నుపయోగించుకొనుకాలము యెక్కువచేయబడదు.

సికింద్రాబాదు (దక్కన్)
౧౨ మార్చి ౧౯౩౫

(ఆజ్ఞచే)
చీఫ్‌కమర్షియల్ మేనేజరు

క్షామమను మాట సరిగాదు

రాయలసీమలో నిజమైన పరిస్థితి

ప్రభుత్వము వారి ప్రకటన

రాయచూరులో క్షామపరిస్థితులున్నవనుమాట సత్యదూరమని ఖండించుచు న. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారు ప్రకటనశాఖద్వారా ఈ క్రింది కమ్యూనికును ప్రకటించినారు:—

"రాయచూరు జిల్లాలో దక్షిణ-పశ్చిమ భాగములలో పరిస్థితులను గూర్చి ఈ మధ్య పత్రికలలో యున్నదిలేనిది కలిపి అతిశయోక్తులతో చేయబడిన కొన్ని వర్ణనలు న. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారి దృష్టికి తేబడినవి. ప్రజలు ఈ వర్ణనలు చూచి పొరపాటు అభిప్రాయములకు లోను కాకుండుటకై వారికి నిజస్థితి తెలియుగాకయని ఈ క్రింది వాస్తవ విషయములు వెల్లడిచేయబడుచున్నవి.

ఋతుపవనములు కొంతవరకు తప్పిపోయినందువల్లను, కొన్నిచోట్ల అతివృష్టియు కొన్నిచోట్ల అనావృష్టియు యేర్పడుటవల్లను, రాయచూరు జిల్లాలోని అయిదు తాలూకాల లో ధాన్యాదులు దొరకుట కష్టమయిన స్థితి యేర్పడినది. ఇట్లు కష్టముల కుతిచేయబడిన ప్రాంతమును ప్రభుత్వమునకు సంబంధించిన సీనియరు ఆఫీసరు ప్రభుత్వాధికారి యొకరు చూచివచ్చినారు. ఆయనకు యితరచోట్లలో క్షామపరిస్థితుల విషయమున మంచి అనుభవముగలదు. అంతేకాదు మొదటి నుండియు ఆప్రాంతముల కష్టనివారణమును గూర్చి అక్కడి అధికారులుకూడ శ్రద్ధవహించుచున్నారు. రెండువిధములను ప్రభుత్వము వారికి ప్రస్తుతము యెక్కడగాని క్షామపరిస్థితులు లేవనియు, కాని రాయచూరు జిల్లాలోను కొప్పల్ జాగీరులోను ఖరీఫుపంట చాలఘోరముగను, రబ్బీపంట కొంచెము తక్కువఘోరముగను పాడైనదని నమ్మకము కలిగినది. ఖరీఫు పంట నష్టముకాగానే పశువుల మేతయు తక్కువైనది. ఆలస్యముగా వేయబడిన రబ్బీ పైరులకు ఉమన్న జనవరిలో వర్షమువల్ల చాల మేలుకలిగినది. అదృష్టవశాత్తుగ ఇదివరకటికంటె యీసారి చాలయెక్కువగా వేయబడినవని తెలియజేయబడినది. ప్రభుత్వము వారు తమకు చేరిన రిపోర్టులను వార్తలను చూచుకొని కష్టపడుచున్న ప్రాంతములలో కష్టనివారణకై కొన్ని పనులనుచేయుటకు ఆజ్ఞాపించిరి. ఈపనులవల్ల తాత్కాలికముగ కష్టనివారణమాత్రమేగాక, ఆప్రాంతములలో ద్రవ్యమునిచ్చి పనికల్పించి ఆప్రదేశముయొక్క ఆర్థికస్థితిని బాగుచేయుటద్వారా స్థిరమైన లాభముకూడ కలుగగలదు.

ప్రభుత్వము వారు ఈ క్రిందివిధముల పనులను, ఉద్యోగములను కల్పించినారు. ఆపంటలనష్టము ననుభవించుచున్నవారికి ఉద్యోగము కల్పించుటకై తామీరాతు శాఖవారికి రూ ౨,౫౧౦౦౦లు ఇప్పించబడినవి. అట్టిపనులలో అయిదు నష్టప్రాంతములలో ప్రారంభించబడి జరుగుచున్నవి. వీటిలో పనిచేయగోరిన యేవ్యవసాయకునికిగాని కూలివానికిగాని పని నిరాకరింపబడలేదు. తేది ౨౬ ఫర్వరి [౨౦ ఫిబ్రవరి] వరకు ఈప్రకారముగ ౧౧౯,౭౬౫ యూనిట్ల కష్టనివారణ జరిగినది. (ఒకయూనిటు అనగా ఒక కూలివానికి ఒకరోజు కూలికిసరిపోవునంత) ఇంతేగాక మరికొన్ని పనులను చేయు విషయము ఆలోచనలోనున్నది.

[అ] వ్యవసాయపు చెఱువుల రిపేరీలకై రూ ౫౦౦౦౦లు ఒసగబడినవి.

[ఇ] లోకల్ ఫండునుండి రూ ౫౦౦౦౦లు ఇవ్వబడినవి. [అ] క్రిందను, [ఇ] క్రిందను అనేకపనులు అప్పుడే ప్రారంభింపబడి చేయబడుచున్నవి.

[ఈ] దూరమునుండివచ్చి తామీరాతు వారి శిబిరాలలో నుండువారికి గుడిసెలకై రూ ౧౦౦౦౦లు మంజూరి చేయబడినవి.

ఈపనులేగాక, యింకను ఉచితముగ భోజనాదులను యిచ్చుట అవసరమేయైనా కనుగొనుటకుగాను ప్రతిపత్తిని తిరిగి విచారించవలసినదని ప్రభుత్వము వారు ఆజ్ఞల నొసంగియున్నారు.

రాయచూరు జిల్లాలోని అయిదు క్షామపు తాలూకాలలో ౭౮౫ గ్రామములకుగాను ౫౦౯ గ్రామములలో ఖరీఫు కిస్తు పూర్తిగా బరాయింపుచేయబడినది. ఇదివరకే రాయచూరులోనేగాక యీరాష్ట్రమందలి తక్కిన జిల్లాలలో కూడ ఖరీఫు అతివృష్టివల్ల రూపాయిలకు ఆ ఆసామీలకు మాఫీయొసగబడియుండెను. రాయచూరులో నష్టముతగిలిన అయిదుతాలూకాలలోను ఈప్రకారము అనుగ్రహించబడిన బరాయింపులయొక్కయు మాఫీలయొక్కయు మొత్తము ౫ లక్షల ౧౭ వేల రూపాయిలు.

తకావీలకై ప్రత్యేకముగా రూ ౧౨౬,౫౦౦లు అవ్వల్ తాలుకుదారుగారివద్ద అప్పగించబడినవి. అప్పుడే యిందులో సగముకంటె యెక్కువ ఖర్చుచేయబడినది. మిగతా ద్రవ్యము తగ్గాతిఅవసరమగు మొత్తములతో చేర్చి ముఖ్యముగా నాగటి యెద్దులకు కట్టెకొరకై తాలుక్దారుగారిచే ఖర్చుచేయించబడును. అదృష్టవశాత్తుగ యీయేడు రాయచూరుజిల్లాలో సగము ప్రాంతములలోమాత్రమే ఋతుపవనములు తప్పెను. తక్కిన చోట్లలో సామాన్యమయినవర్షము పడినది; ఖరీఫుపంటలు చక్కగ పండినవి. కాబట్టి క్షామపుతాలూకాల పరిహద్దులలో ఉపయోగపడగా మిగిలినకడి చిక్షామప్రాంతములలోని ప్రస్తుత అవసరములకు చాలును. మునిసిపాలిటీలకును పాలిచ్చు ఆవులకును గడ్డిని స్థానికధర్మాత్ములు ఉదారహృదయములతో సహాయమొసగుదురుగాకయని ప్రభుత్వము వారు కోరుచున్నారు.

ఇట్టి ఉద్యోగమును పనికల్పించుటమాత్రమేకాదు రాయచూరుజిల్లాలో నీరు కావలసినంత దొరకక కష్టమగుట సాధారణము. కాబట్టి గతరెండేండ్లలో ౧౧ లక్షల వేల రూపాయలను ఖర్చుచేసి ౧౨౬౦ బావులు కట్టించబడినవి, లేక బాగుచేయబడినవి. ఇదేకాలములో ఒకప్రాంతమునకు యింకొక ప్రాంతమునకు సంబంధము కలిగించుటకై ౧౧ లక్షల ౯౦ వేల రూపాయలు ఖర్చుచేయబడెను. ఈఖర్చుఅంతయు క్షామ నివారణ నిధినుండి చేయబడినది. ఇది ఆజిల్లాలో తామీరాతుశాఖవారు సాధారణముగా చేయుఖర్చుగాకనే.

న. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారికి పరిస్థితియంతయు సకాలమున సరియగుశ్రద్ధతో గమనింపబడుటచే పరిగానిగ చేతులలో లొంగియున్నదనినమ్మకము. మార్పులేమయిన కలుగునోయని జాగ్రత్తగ గమనించబడుచున్నది. ఇంకను అవసరమయినపనులు చేయుదురు. ప్రభుత్వము మంజూరియంత ఉదారముగ ఖర్చుపెట్టవలెనో అంతదూరసహాయము క్షామప్రాంతములలో విస్తారికయబడినది. ప్రభుత్వము వారు చేయుచున్నట్టిపనులచే కొప్పల్ జాగీరులోను నవాబు సాలార్ జంగ్ బహాదరుగారిచే యేర్పాటుచేయ నాజ్ఞాపించబడినది.

నిజాం రాష్ట్ర రౌండుటేబిల్ సభ

నిజాం పౌరసంఘ కార్యదర్శులగు మౌల్వీ అలీఖాన్ సేఠ్ గారిట్లు ప్రకటించుచున్నారు —

హైదరాబాదు భవిష్యత్తు సమస్య దినదినము ప్రాముఖ్యమైన క్లిష్టరూపమును దాల్చుచున్నది. సమాఖ్యయందు పాల్గొనుటవలన కలుగు ఫలితములను గమనించుచో మహోన్నతత నొందిన శ్రీనిజాం ప్రభువుగారి సమక్షమున యీ సమాఖ్య సమస్య ననుసరించి ప్రభుత్వపక్షమున వివిధమైనట్టి సూచనలైనను సర్పించుకొనుటకుపూర్వము రాష్ట్రముయొక్క ప్రముఖులైనట్టియు, రాష్ట్రాభిమానులగునట్టియు వారలసమావేశ ఫలితముగా యుత్పన్నములగుసూచనలను శ్రీప్రభువుగారి కర్పించుకొనుట త్యావశ్యకముగా గన్పట్టును. ఏతదుద్దేశ్యము నెరవేరుటకై రాజకీయశాఖామంత్రులగు నవాబు మెహదీయార్జంగు బహద్దరుగారియాజమాన్యమున నిజాంరాష్ట్ర రౌండుటేబిలు కాన్ఫరెన్సును సమావేశపరచుట సులభవిధానమైయున్నది. ఇందు సమాన సంఖ్యగా అధికారఅధికారేతర ప్రతినిధులుండుటావశ్యకము. అధికారసభ్యులందు నవాబు సర్ అక్బరుహైదరి నవాబుఛత్తారి బహద్దరుగారున్ను దిగువసభ్యులును యుండుట యుక్తము.

౧. నవాబు అలీనవాజ్ జంగుబహద్దరు ౨. నవాబు మెహదీయార్జంగు బహద్దరు ౩. నవాబు జుల్ఖదర్ జంగు బహద్దరు ౪. నవాబు మిర్జాయార్జంగు బహద్దరు ౫. రాజాబహద్దరు రాయ్ ఇంద్రేశ్వర బాధురుగారు ౬. రాయ్ శంకరప్రసాదుగారు ౭. నవాబు నిజామత్ జంగు బహద్దరు ౮. ప్రొఫెసరు సీనుగూరి మాణిక్యరావు ౯. ప్రొఫెసర్ హుసేన్ అలీ మిర్జా ౧౦. ప్రొఫెసరు కేశవయ్యంగారు ౧౧. ప్రొఫెసరు హబీబుర్రహమాన్.

ఉపకారవేతనము పొందినయధికారులతో నవాబు సర్ నిజామతుజంగు బహద్దరు, నవాబు సర్ అమీన్ జంగు బహద్దరు, రాజాబహద్దరు కృష్ణమాచార్ గారల చిరకాలానుభవము వలన లాభము పొందుట విశేషము.

అధికారేతర ప్రతినిధులుగా శాసనసభ కార్పొరేషన్, జాగీర్దారుల సంఘము హైదరాబాదు న్యాయవాదసంఘము, హైదరాబాదు చేంబరుఆఫ్ కామర్సు మొదలగు ముఖ్యసంస్థలచే యెన్నుకొనబడుసభ్యులును, పత్రికాసంపాదకులును ఆహ్వానింపబడవలయును. ఇందువలన అధికారేతర ప్రజాభిప్రాయము స్పష్టముగా వెల్లడికాగలదు.

అధికారేతరసభ్యులు ౧౫గురైయుండవలయును. అప్పుడు అధికార అధికారేతరసభ్యుల సంఖ్య (అనగా అధ్యక్షుడుగాక ౧౨గురు అధికారసభ్యులును, పదుగురు ఉపకార వేతనము పొందిన అధికారసభ్యులును, ౧౫గురు అధికారేతర సభ్యులును నుందురు) సమానముగా నుండును. ఈముప్పదిగురుసభ్యుల సమ్మేళనము రౌండుటేబిలుకాన్ఫరెన్సుయొక్క విచారణానంతరము ఒక నివేదిక సిద్ధముచేయబడి మహోన్నతతవహించిన శ్రీ నిజాం ప్రభువుగారికడ సమర్పించుకొనబడునో రాష్ట్రముల నిజమగుభావములును, యాశయములును, శ్రీప్రభువుగారు గ్రహించెదరు.

ఉన్నతాధికారులీసూచనను సానుభూతితో విచారణ గావించెదరని యాశించుచున్నాను. (అం.ప్ర)

ప్రజావిద్యా మహాసభకు అనుజ్ఞ లభించుట

ప్రజావిద్యా మహాసభయొక్క కార్యదర్శిగారు ఈ క్రిందివిధముగా మాకు తెలియజేసినారు,

ప్రజావిద్యా మహాసభ సమావేశము చేయుటకై రెండుమూడు సంవత్సరములనుంచి అనుజ్ఞకొరకు కోరడమయి జరుగుచున్నది. ఆఖర్ దాదు న్న ౧౩౪౫ ఫసలీలో ఈ క్రిందిషరతుల ఒప్పుకున్నయెడల మహాసభ సమావేశము చేయుటకు అనుజ్ఞయివ్వబడునని సర్కారువారి తరఫునుంచి తెలియజేయబడెను.

౧. సర్కారు ఆలీ ఫర్మానుప్రకారము, జమానతు దాఖలుచేసి అధ్యక్షునికొరకు అనుజ్ఞ పొందవలెను

౨. మహాసభ ఒకరోజుకు సంబంధించి వుండవలెను.

ప్రజావిద్యా మహాసభవారు ఈ రెండుషరతులను ఒప్పుకొనరై ౧౩౪౫ఫసలీ మొహర్రము సర్కారువారి సన్నిధిలోనికి ఒక విజ్ఞాపనపంపి, ,,ముల్కీ అధ్యక్షుడుగ నెన్నుకొనబడును కాబట్టి ఆంధ్రమహాసభకు యొట్టిషరతులు లేకుండా, యేవిధముగా అనుజ్ఞయిచ్చినారో ఆవిధముగా ప్రజాహిత విద్యామహాసభకొరకు మంజూరి యిప్పించవలెను.

ప్రస్తుత విద్యావిధానము యేవిధముగా వుండవలెనను విషయములో యెన్నియో కమేటీలు యేర్పడి చర్చలు జరుగుచున్నవి. ఇట్టిసమయములో ప్రజావిద్యా మహాసభవారికి అనుజ్ఞయిచ్చుట చాలాముఖ్యము. కాని ప్రస్తుతస్థితి గమనించి యథాప్రకారము పైచెప్పిన షరతులను ఒప్పుకొనవలసినదిగా ప్రభుత్వమువారు మాకు హుకుంపంపినారు కొద్దికాలములో పరిస్థితులు గమనించుటకై స్థాయిసంఘము సమావేశమై ఆలోచించును.

విందులు

ఉస్మానియాకాలేజి భూగోళ శాస్త్రాధ్యాపకులగు మౌల్వీ ఖలీలుల్ జమా సిద్దికీ బారట్లా గారు పి. హెచ్ డి., డిగ్రీ పరీక్షలో ఉత్తీర్ణులైన సందర్భమున డాక్టర్ హామీదుల్లా గారికి విందొసంగినారు. ౨౧ మార్చినాడు నవాబు మీర్జా అక్బరలీఖాన్ సాహెబ్ సయీదరి ప్రెంచ్ గారికి తమ సొంతభవనమందు విందొసగిరి. ఇందులో గొప్పఉద్యోగులు కూడ పాల్గొనిరని తెలియుచున్నది.

డాక్టరు మెకంజీగారి ప్రయాణము

ఛాన్సలర్ ఉస్మానియా విశ్వవిద్యాలయపు పోస్టైనట్టి ఛాన్సలరుగారు ౨౩ మార్చి ౧౯౩౬ రోజు ఇంగ్లాండుకు వెళ్ళగలరు. వీరిస్థానములో మౌల్వీ ఖాజీమహమ్మద్ హుసేన్ సాహెబ్ సాహెబుగారు ప్రిన్సిపాల్ గా పనిచేయుదురని తెలియుచున్నది.

బహిరంగసభా నిషేధము

హైదరాబాదు మార్చి౧౧ — నగర ప్రముఖులగు శ్రీయుత వామన నాయక మౌల్వీ అబ్దుల్ హసన్ సయ్యదలీసాహెబ్ మౌల్వీ అహమదు మొహియొద్దీన్ సాహెబ్ మొదలగువారిచే గతనెల ౨౧ వ తేదీనాడు హైదరాబాదు సంస్థాన ప్రజలపక్షమున బహిరంగసభ సమావేశపరచుటకై యనుజ్ఞకొరకై యొకమనవిని పంపుకొనినప్పటికిని ప్రభుత్వము వారిచే నిరాకరింపబడెను. ఈబహిరంగసభ హైదరాబాదు సంస్థానము సమాఖ్యయందు చేరుసమస్య యుచితమైనదియు తదితరములను ఆలోచించవలయునని కోరుటకు సమావేశపరుపబడనుండెను. బహిరంగసభలవలె కాక ఇరువదిమందికి మించని సభా సమావేశమున కనుజ్ఞకోరబడెను.

శాసనసభ

ఇటీవలవే సమావేశమైన శాసనసభ ఉపసంఘ సమావేశమునందు ఉన్నత న్యాయస్థాన ప్రధానన్యాయమూర్తులగు నవాబు మిర్జాయార్జంగు బహద్దరుగారిచే ప్రతిపాదింపబడిన క్రిమినల్ ప్రొసీజరు కోడునందలి సంస్కరణలు కొన్నిమార్పులతో యంగీకరింపబడెనని తెలియుచున్నది. ఈసంస్కరణల ప్రతిపాదన సంపూర్ణ శాసనసభయందు ప్రవేశపెట్టబడును.

రజతోత్సవనిధి

చక్రవర్తిగారి రజతోత్సవనిధికై సికింద్రాబాదు, హైదరాబాదు ప్రజలపక్షమున సుమారు ౩౩ వేల రూపాయలు సమకూరెను. ఇందు మహోన్నతవహించిన శ్రీనిజాం ప్రభువుగారు ౨౫ వేలును యువరాజసమానులగు మేజరు హాకాన్సాఫ్ నవాబు అజంజా బహద్దూరుగారు ఒక వేయిరూపాయలును వారి సతీమణియగు దుర్రెషహవారు రాకుమారిగారు ౫ వందల రూపాయలును గౌ. రసిడెంటుగారు డి.జి. హార్డిగారు ౧౫౦౦ లను యొసగిరి. సేటు ఘనశ్యాందాసు కల్లఛిదాసుగారు రెండువేల రూపాయలొసంగిరి.

సెలవు ఫర్మాను

శ్రీప్రభువుగారు ఫర్మానుద్వారా ౧౭ మార్చి ఆదేశముననుసరించి ౧౩౪౫లో సెలవుయిచ్చినారు.

నిజాం రాష్ట్రమందు ధరలు

౧౩౪౫ ఫసలీ ఫర్వర్ది ౧౩౪౫ మొదటి పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదులధర లెట్లుండెనో క్రింది పట్టికవలన తెలియనగును. హాలీ రూపాయ ౧ కి ఎన్ని శేర్లు, చటాకులు ఉండెనో తెలుపబడినవి.

జిల్లాలు	మొరటువరకపు బియ్యము	మొదటిరకపు వడ్లు	రెండవరకపు వడ్లు	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్క జొన్నలు	శనగలు	ఉప్పు
హైదరాబాదు నగరము	7_ 8	......	...	8_ 0	9_ 8	12_ 0	...	...	10_ 0	9_ [illegible]
వరంగల్లు	8_ 6	16_ 0	18_ 6	7_ 1	12_ 15	13_ 5	...	15_ 5	8_ 0	9_ 8
కరీంనగరు	5_ 15	16_ 6	18_ 2	8_ 2	11_ 7	......	...	11_ 9	9_ 8	9_ 6
ఆదిలాబాదు	8_ 5	16_ 2	17_ 14	8_ 11	18_ 8	......	...	12_ 5	10_ 7	8_ 1
మెదకు	7_ 5	15_ 8	18_ 12	9_ 6	10_ 9	10_ 0	14 0	17_ 0	9_ 10	8_ 14
నిజామాబాదు	9_ 19	15_ 15	17_ 7	10_ 0	11_ 11	......	...	18_ 5	10_ 6	9_ 0
మహబూబునగరు	7_ 4	17_ 6	19_ 8	6_ 12	12_ 0	11_ 13	16_ 0	...	10_ 8	8_ 1
నల్గొండ	8_ 0	16_ 13	17_ 18	6_ 9	12_ 9	12_ 2	......	15_ 0	8_ 8	9_ 4
ఔరంగాబాదు	7_ 6	......	...	10_ 14	14_ 0	12_ 4	......	16_ 0	11_ 6	9_ 6
బీడు	6_ 12	......	16_ 0	9_ 15	13_ 10	12_ 7	...	...	11_ 9	8_ [illegible]
నాందేడు	7_ 0	14_ 8	16_ 8	10_ 7	12_ 6	10_ 0	[illegible]	...	10_ 12	8_ 7
పర్భణి	7_ 1	......	16_ 12	9_ 15	13_ 9	12_ 0	[illegible]	...	10_ 10	10_ 2
గుల్బర్గా	6_ 13	......	13_ 8	7_ 7	10_ 5	11_ 13	12 0	...	7_ 13	8_ [illegible]
ఉస్మానాబాదు	7_ 11	......	...	11_ 7	12_ 2	12_ 5	...	...	11_ 14	9_ [illegible]
రాయచూరు	5_ 12	13_ 14	10_ 11	7_ 5	10_ 8	11_ 0	...	...	6_ 16	8_ [illegible]
బీదరు	7_ 9	......	12_ 0	10_ 10	1 4	10_ 10	15_ 0	...	10_ 11	8_ [illegible]

గోలకొండ పత్రిక

(శ్రీ [illegible] సంవత్సర ఫాల్గుణ బ॥ ౫)

సోమవారము

ప్రజాపక్షవిద్యా మహాసభ

ఏరాష్ట్రమందుగాని ప్రభుత్వమువారికి సరియైన సహాయముకాగల ప్రజాభిప్రాయము యేర్పడుటకు పత్రికలును, బహిరంగసభలును ముఖ్యసాధనములు. కనుక ఈప్రజాపాలనయుగములో సామాన్యపరిస్థితులుగల అనేకదేశములలో సభాస్వాతంత్ర్యము, పత్రికాస్వాతంత్ర్యము అనునవి ప్రజలయొక్క పవిత్రములైన హక్కులుగ భావింపబడుచున్నవి. అసత్యవార్తలను ప్రకటించు పత్రికలు యీమధ్య అధికమగుచున్నవి కాబట్టి అట్టివాటిని అణగద్రొక్కవలెనని తనకు అనేకులు వ్రాసియుండిరనియు, కఠినశాసనముల నేర్పరచి అటువంటి పత్రికలను అణగద్రొక్కుట ఒకలెక్కలోనిదికాదుకాని ఆశాసనములవల్ల ప్రజలస్వాతంత్ర్యమునకు భంగముకలుగును కాబట్టి శాసనములద్వారా చర్యగైకొనుట తనకు యిష్టముకాదనియు బ్రిటిషుప్రధానమంత్రియగు మెగ్డొనల్డుగారు ఒకనెలలోపలక్రింద ఉపన్యసించినమాటలను యీసందర్భమున జ్ఞప్తిచేసికొనవచ్చును. ఈ మాటలు పత్రికల విషయమున యెంత బలముతో వర్తించునో బహిరంగసభల విషయమునను అంతబలముతోనే వర్తించును. ఈమాటలను దృష్టిలోనుంచుకొన్నప్పుడు, మన రాష్ట్రమందలి గష్తీనిషాన్ ౫౩ చే ప్రజాస్వాతంత్ర్యమునకు కలిగిన భంగము ఆశ్చర్యకరముకాకపోదు. ఈశాసనముచేసిన వారి ఉద్దేశ్యము మంచిదేయై యుండవచ్చును కాని ఆచరణలో దీనివలన యెన్నియో నిర్బాధములైన సభలు జరుగకుండ నాగిపోయినవి.

విద్యావిషయమునుగూర్చినచర్చలు ఆలోచనలకంటె నిర్బాధమైన, శాంతమైన చర్చలు ఆలోచనలు ఉండజాలవు, ప్రజాపక్షవిద్యామహాసభ అటువంటి విద్యావిషయములకు సంబంధించినసంస్థ. ఈసంస్థయొక్క ప్రథమ మహాసభ ౧౯౩౦ [illegible] లోను ద్వితీయ మహాసభ ౧౯౩౨ [illegible] లోనుజరిగెను. సరిఅంతటితో దానికి [illegible] సమావేశము తర్వాత ఆంధ్రమహాసభకు పట్టిన అవస్థను పట్టినది. తృతీయమహాసభ [illegible] తృతీయాంధ్రమహాసభ [illegible] కాని ప్రజాపక్ష విద్యామహాసభ యొక్క తృతీయమహాసభావేశమునకు ప్రభుత్వమును ప్రార్థించుచున్నది.

స్థలాంతరమున నేటివరకు ప్రభుత్వమునకు [illegible] చేయబడిన యత్నములు తత్ఫలితములు ప్రకటింపబడియున్నవి. సభాసమావేశము కోరువారు [illegible] నే అధ్యక్షునిగ యేర్పరచుకొనవలయునను షరతును అంగీకరించుచు ఆంధ్రమహాసభకువలెనే జమానత్తుఖర్చులక్రింద అనుమతి కోరుచున్నారు. ద్రోహకరములగు భాషణములు జరుగకుండ జాగ్రత్తగైకొనుటయే యీబహిరంగసభానిషేధాజ్ఞయొక్క ఉద్దేశ్యమైనచో అట్టిదానికి సామాన్య జామీను ప్రతిభయమే చాలును. అందుకై సభలను జరుగకుండ ప్రారంభముననే ఆటంకపరచుట ప్రజాస్వాతంత్ర్యమును గౌరవించు ప్రభుత్వమువారికి తగినదికాదు. మన ఆర్థిక శాఖామాత్యులగు సర్ అక్బర్ హైదర్ నవాబుజంగు బహాదరుగారు ఉస్మానియా పట్టభద్రులకిచ్చిన ఉపన్యాసములో వివేకవంతమగు ప్రజాభిప్రాయము వృద్ధిజెందుట మంచిదేయని నుడివియుండిరి బహిరంగసభా నిషేధాజ్ఞ యీఉదారాశయమునకు అనుగుణమైనదిగ లేదు. ప్రభుత్వమువారు సభలను జరుగనిచ్చుచు అవి ప్రమాదకరమైనమార్గము పట్టకుండ శ్రద్ధవహించవచ్చునుగాని, జరుగనీయకుండ ఆపివేయుట వలన ప్రజాభిప్రాయమణగినది యేర్పడనే యేర్పడజాలదు

ఇపుడు విద్యావిధానమందు గొప్పసంస్కరణలను ప్రవేశపెట్టువిషయమై ప్రభుత్వమువారు ఆలోచనలు చేయుచున్నారు ఇపుడుండువిధానములో జనులకు అతృప్తికరమైనఅంశములుగలవు ఈ అంశములను ఎట్లుమార్చుట శ్రేష్ఠము అను దానిని విచారించుటయు, ఆవిషయమున ప్రజాభిప్రాయమును ఏకతోముఖముజేయుటకు యత్నించుటయు ప్రజాపక్షవిద్యామహాసభవంటి సంస్థకు యీసమయమున చాలముఖ్యవిషయము కాబట్టి వారు సభావేశమునకై అధికముగా ఆందోళనపడుచున్నారు ప్రభుత్వమువారు యిందలి న్యాయమును గుర్తించి తప్పక మహాసభజరుపుటకు వారికి అనుమతినిచ్చుట యుక్తము

శ్రీత్యాగరాజోత్సవములు

కాచిగూడలో శ్రీ త్యాగరాజోత్సవములు యీసారి నిరుటికంటె చాల [illegible] విధముగా జరిగినవి ప్రతిరోజును గానమో హరికథయో [illegible] కంటె చాల యెక్కువమంది జనము ఆకర్షింపబడుచుండెను. గానసభలకును హరికథలకును ప్రత్యేకముగ కాక విశాలమైన పందిరవేయబడియుండెను. అందులో వేదికకు ఒకకొనలో శ్రీత్యాగరాజస్వామివారి పటము అమర్చబడియుండెను. [illegible] గాయకులవేదిక యెత్తయినది అమర్చబడియుండెను. గానము పరిశీలించబడునట్లు చేయుటకై [illegible] విశాలముగా అమర్చబడియుండెను. పండితులకును మధ్యభాగమునను [illegible] స్థలములు యేర్పాటు చేయబడియుండెను. [illegible] టిక్కెట్టుపత్రము మొదటి ప్రవేశపెట్టబడిన ది. ఏ. బి [illegible] తెరువబడినవి. ఒకమూల [illegible] వారందరు మూలను శ్రీత్యాగరాజస్వామి పటమునకు సమీపమున కూర్చుండునట్లు యేర్పాటు చేయబడెను. స్త్రీలకు ఒకవైపు పురుషులకు ఒకవైపు స్థానములు నిర్ణయింపబడెను. [illegible] వాలంటీర్లు. [illegible] యేర్పాట్లు [illegible] మొత్తముమీద యీసారి శ్రద్ధతో మంచి యేర్పాట్లు చేసినందుకు [illegible] ఆరవముదయ్యంగారు. వి. ఏ. బి. [illegible] గారు ప్రశంసనీయులు.

౧౭-౩-౧౯౩౫ [illegible] ఉదయము [illegible] గంటలకు ఉత్సవము ప్రారంభమాయెను. ౧౮-౩-౧౯౩౫ సాయంకాలము ౫౹ గంటలనుండి ౭ గంటలవరకు శ్రీవిద్యార్థి [illegible] రాజయ్యంగారి పాటకచేరి జరిగెను. జనము క్రిక్కిరిసి వచ్చియుండిరి. ఈరోజునుండే ౧౮-౩-౧౯౩౫ గురువారమువరకు శ్రీమాన్ రాజయ్యంగారు [illegible] తో దినదినము [illegible] లో వెళ్లి [illegible] పాటలు పాడిరి. వారి త్యాగరాజకృతులలో వారి శ్రావ్యమాధుర్యమును పొగడుచు యీపాటకుల యాజమాన్యము క్రింద శ్రీమాన్ అయ్యంగారి గానసభచేసి పలికెను. పెద్ద త్యాగరాజు ఆరాధనలో [illegible] వారి గానసభ సమర్పించుటకు తీర్మానింపబడెను. ఇకనిదియు త్యాగరాజోత్సవములలో వారిగానమును అధికముగ ఆకర్షించుటకు తోడ్పడెను అరుణాచలప్పగారి హార్మోనియంనైపుణ్యము రంగప్పగారి మృదంగవాద్య నైపుణ్యము వారి గానమాధుర్యమునకు తగినవిగ నుండెను రాజయ్యగారిది మంచిశారీరము దూరమునకు వినబడు ఖంగుమనుకంఠము స్వరమాధుర్యముతో అంతకంటె యెక్కువమాధుర్యముగల కంఠములుకలవుకాని “నీ రసాగరశయనా” అను త్యాగరాజకృతిలో వారొక ప్రత్యేకమాధుర్యమును పొంచెదరు. ఆదివారి ప్రత్యేకమైనసొమ్ము. రాజయ్యంగారుపాటకచేరి ముగించబోవుసమయమున వారికి వీణరాజారావు పొందుపరచు శ్రీఅరవముదయ్యంగారు సువర్ణపతకమును సమర్పించినతర్వాత పదిమంది వారిని క్షీరసాగరశయనా పాడవలసినదని పలుమారు ప్రార్థించిరి ఆకృతి పాడబడినప్పుడు జనమంతయు నిశ్శబ్దమై తన్మయత్వము చెందెను జగదోద్ధారణా ఆనే కన్నడకీర్తనయు వారు అతిమనోహరముగ పాడిరి [illegible] అమృతముగపాడి జనులను మెప్పించిరి మొత్తముమీద చూచినచో రాజయ్యంగారి కీర్తనలయు [illegible] సాగరశయనా మాలకంద మనివంమను

ఆరోజు రాత్రి ౯౹ గంటలనుండి ౧౨ గంటలవరకు జోతిరాంగారు వారికొట్టుతో హిందూస్థాని పాటకచ్చేరి చేసిరి

౧౯-౩-౧౯౩౫ మంగళవారం సాయంత్రము ౫౹ గంటలనుండి ౭ గంటలవరకు పి. యస్. శేషగిరి భాగవతారుగారి తమిళ హరికథ జరుగవలసియుండెను కానివారు సమయమునకు రాలేనందున వారి హరికథ ఆరవతేది ఆదివారమునాటికి మార్చబడెను ౧౯వతేది మంగళవారమునాడు రంగదాసుగారి వేణుగానము జరిగెను యెం. యస్. అల్వారుగారు ఫిడేలును వారణాసి సుబ్బయ్యగారు మృదంగమును వాయించిరి వేణుగానము సామాన్యముకాదు ఇంతవరకు అనేకవిధముల విరోధించవలసియుండును రంగదాసుగారు అన్యస్యముగ వేణుగానమునల్ల పలికెను ఆశ్చర్యపరుస్తు అదేదినము రాత్రి ౯౹ గంటలనుండి ౧౧౹ గంటలవరకు శేషాద్రి శ్యామశాస్త్రిగారిచే హరికథాకాలక్షేపము హరికథ జరుపబడెను

౨౦-౩-౧౯౩౫ బుధవారమునాడు మైసూరు ఆస్థానవిద్వాంసులగు కేశవమూర్తిగారు సాయంత్రము ౬ గంటలనుండి వీణాకాలక్షేపము చేసిరి వీణాగానము యెపుడు పండితులు మంచిసామ్రాజ్యముచేసి అనుభవించవలసినదేకాని ౧౦౦౦ మంది జనముచేయుచోట యిది సరిపడగినదేకాదు వీణాస్వరము చాలసన్ననిది దగ్గరనుండువారికే వినబడుటకవకాశము అట్టిదానిని పెద్దసభలో పెట్టినచో దూరములో నుండువారికి వినుటకు గలభాగ్యము లేదు యిదివీణావిషయము తెలిసినప్రతివారికిని ముందుగ తెలిసియుండునదే అనుకొన్నట్లే ఆయువది వీణవాయించ ప్రారంభించిన ౧౫-౨౦ నిమిషములకే దూరములోనుండు జనులు గోలచేయసాగిరి కార్యనిర్వాహకు లెంత చెప్పినను యీఘోషదగ్గదేను రాత్రి స్వీకర్త యేర్పాటులుకూడ కృత్యకలిగింపలేదు వేదికను మధ్యస్థానమున అమర్చవలసినదని జనులు కోరిరి అది నెరవేర్చుట సాధ్యముకాలేదు. అందువల్ల కొంతసేపుండి ఏ. బి. తరగతులలోనివారు చాలమంది వెళ్లిపోయిరి. ఇట్లుజనము తగ్గినతర్వాత మరల వీణ ప్రారంభించబడెను. అప్పుడుజనము తగ్గియుండుటచే తృప్తికరముగ వినపడెను. కేశవమూర్తిగారు బహునైపుణ్యముతో వీణవాయించిరి. పండితులు పామరులుఅందరును సమానముగా ఆనందపరవశులైరి. అంతకు ముందురోజులకంటె యీరోజు జనముచాల యెక్కువగ వచ్చియుండెను. మరల తర్వాత రోజులలోకూడ యింతజనము రాలేదు

౨౧-౩-౧౯౩౫ గురువారం సాయంకాలము ౫౹ గంటలనుండి ౭ గంటలవరకు శ్రీ బాబాయి కన్నగారి హిందూస్థాని గానము జరిగెను. ఈగానము తక్కినవారి గానములమంత రక్తికట్టించలేదుకాని మనోహరముగనే యుండెను. ఆరాత్రి ౯౹ గంటలనుండి ౧౨ గంటలవరకు శిష్టా పూర్ణయ్య శాస్త్రిగారి హరికథకులు [illegible] గారి సహాయముతో హరికథ జరిగెను. హరికథ భక్తిరసపూరితమై చాలబాగుండెను.

౨౨-౩-౧౯౩౫ శుక్రవారం సాయంకాలము [illegible] గారి ఫిడేలుతోను [illegible] గారి మృదంగముతోను [illegible] శాస్త్రిగారి గానము జరిగెను. కృష్ణశాస్త్రిగారు గానములో చూపిన ప్రతిభ సంగీతపండితుల నుండి మంచి మెప్పుపొందెను. [illegible] గారి ఫిడేలు [illegible] చాలమంది [illegible] అని అనిరి. కృష్ణశాస్త్రిగారు [illegible] ఇంతవరకు [illegible] లేకపోవుటచేత జనులు అభిప్రాయపడుచున్నారు.

౨౩-౩-౧౯౩౫ శనివారము సాయంత్రము ౬ గంటలనుండి ౯ గంటలవరకు చిలకలపూడి వెంకటేశ్వరశర్మగారి గానము, [illegible] భూషణంగారి ఫిడేలుతోను, రాధాకృష్ణరావుగారి మృదంగముతోను జరిగెను. శ్రీయుత వెంకటేశ్వరశర్మ

గారి మూర్తి చిన్నదిగానున్నదనో వీరేమి గొప్పపాట పాడగలరని అనుకొనుచున్న కొందరు ఆడంబరమూర్తులలో వైణికులింకను కరిగిపోగలరని రొంతముమహించలేకరైరి. తక్కువవరోజాల లోకంబు అతిజోలిన జనమూలించెను తక్కువదేమి రానివారం దరులకోనానానందమునానందింపజేయుచుండిరి. ఆపియుండెను శ్రీయుత వెంకటేశ్వరశర్మగారు ఎంత అంగవిక్షేపము చేసిన ను యెంతకంఠశోషణము చేసినను యివివారి గానమాధుర్యములో చంద్రకిరణములలో చంద్రునివలె మునిగిపోయెను. శ్రీయుతుల స్వరప్రస్తారప్రతిభాపూర్వకత్వమువలని కొంత పం డితులకైన ఒకటి రెండుదోషములను కనిపెట్టవచ్చునో యేమో కాని సభికులందరును తక్కువరోజాలలో మగ్నులైరి. శ్రీ యుతుల గానమాధుర్యము మరలంప చేసినదని అభిప్రాయప డుచున్నారు. వీరికంఠముయొక్క విద్వత్తును చూపించినవా రుండియుండరు. కొనిపిరిచిరలె వారి గానము రక్తి కట్టించలేక పవంతవరకు సర్వము వీరితమిక గానములో అనేక ధిక్కులు అ నేకవిధములు ఆనందములుగ జేసెను. జయదేవుని గీతగోవింద ములోని ఒక గీతమును రాధావిరహమును వర్ణించునదాని వారు పాడినపుడు భావముకూడ అతిమనోహరముగ వ్యక్తమై దనం ద యునిమడింపకపోలేదు. శ్రీయుతులచే హైదరాబాదు సికిం ద్రాబాదులలో మరికొన్ని గానసభలు చేయించి త్యాగరాజో త్సవములందు పాల్గొనవిచ్చినయెడల వారి గానచేమాధుర్యము కలుగుటకవకాశము సమాపూర్వక బాగుండును.

ఆంధ్ర జన కేంద్ర సంఘము కార్యకారిణీ సభ

౧౩-౮-౪౪ ఫ. నాడీసభ శ్రీయుత బూర్గుల రామకృ ష్ణరావుగారి భవనమున సమావేశమైనది. శ్రీయుత పులిజాల వెంకటరంగరావుగారు కార్యమునకై నల్లగొండనుండివచ్చి అ ధ్యక్షత వహించిరి. ఆయనకు సభ్యులు సభకువచ్చిరి. వీరు కాక శ్రీయుతులు మందుముల నరసింగరావు, తిరుమల కృష్ణశర్మ, ఆ. వెంకటరామయ్య, వేముగంటి రామకృష్ణారావు గార్లు (ఆహ్వానము) సభ నలంకరించిరి. మొదటి గారి తంపబడిన విద్యా విధానవిషయికౌర్యక్రమయును. కృష్ణ ఆంధ్రమహాసభ నివేదిక ను. గత మహాసభవారి గ్రంథమును. "విజ్ఞానరాష్ట్రం రాష్ట్రమున కు "నిర్బంధ ప్రారంభవిద్య" యను అనుగ్రహస్తకములను ప్ర కటించుటకును ప్రచారముకొరకు యత్నించీపమ కొనుటకు ను, జిల్లామహాసభా సమావేశవిషయమునను, తీర్మానింపబడి నది. కొన్ని ముఖ్యవిషయములలో ప్రభుత్వమువారితో విన్న వించుటకు శ్రీయుత బూర్గుల రామకృష్ణరావుగారిని కోరనైన ది. మహబూబునగరము జిల్లాలోని కందూరుమండలమునకు లో పునున్న ఆదిమాంధ్రమహాసభావిద్యాలయములు అభినందింపబడి నాయి. యుక్తసంవత్సర అదాయవ్యయపత్రము అంగీకరింపబడి నది. లక్ష్మణరాయ పరిశోధకమండలిని ప్రత్యేక సహాయముగానుండు టకు ఉపయోగకరముగనుండునని తీర్మానించి ఆవిషయమున త గిన ప్రత్యుత్తరవ్యవహారము చేయ కార్యదర్శిని కోరబడినది.

మున్నూరు కాపు మహాసభ

ఈ వైశాఖమాసమున హైదరాబాదులో మున్నూరు కా పు మహాసభ జరుగునని తెలియవచ్చుచున్నది. ఇసామియాబజా రువందలి సుప్రసిద్ధ బట్టల వర్తకులగు శ్రీయుత తుంగస్వామి గారి అధ్యక్షతక్రింద మంచిపలుకుబడిగల ఆహ్వానసంఘము మేర్ప డినది. ఈకాన్ఫరెన్సులో మున్నూరుకాపుల విద్యా సాంఘిక విషయములు చర్చింపబడును.

శ్రీ యువరాణీగారి ప్రయాణము

శ్రీయువరాణీగారు హైరోషిమా వారు మద్రాసు బెంగుళూ రు వేసవికాలము సుఖము గడుపుటకై ౨౫ ఆదీబెహిష్తు ౧౩౪౪ ఫ సోమవారంనాడు వెలగిపోయెదరని తెలియు చున్నది.

రాజాబహద్దరు కృష్ణమాచారిగారు ౧౫ ఆదీబెహి ష్త ౧౩౪౪ సాలునాడు హైదరాబాదు నుండి డెహిలీ వెళ్లిరి.

మ.ఘ.వ నిజాం వర్తకశాఖాభ్యక్షులు సర్ ... అక్బరు హైదరీగారు ౧౫ ఆదీబెహిష్తు ౧౩౪౪ ఫ॥ రోజు డెహిలీ వెళ్లినారనియు మీరుమూడు నాల్గురోజులలో తిరిగివత్తురని తెలి యుచున్నది.

వివాహము

ఆమంవతీయ సంఘ కార్యదర్శులగు శ్రీయుత యస్. ఆర్. బాటమ్మగారివివాహము చాదర్ఘాటుపూల్ వద్ద ఆది హిందూ భవనమందు ఫాల్గుణ ౧౪ సోమవారం ఉదయము పదిగంటలకు జరుగును.

హైదరాబాదుపట్టణ సహకార సంఘ మహాసభ

ప్రథమ వార్షిక సమావేశము

హైదరాబాదుపట్టణ సహకారసంఘమహాసభయొక్క ప్రథమవార్షికసమావేశము పూర్వంగా సోమవారమునాడు ఉ దయము పబ్లిక్ గార్డెనులోని టౌనుహాలులో ప్రారంభమయ్యె ను. జనానాస్త్రీలు సభలోపాల్గొనుటకై విశేషమైన యేర్పా టులు చేయబడెను. అతిథులకుసత్కారము చేయుటకై ధవళ జ రోవస్త్రములకనుండిరి. సహకారసంఘపద్ధతిపై నిర్వహించ బడుచున్న పరిశ్రమలవల్ల తయారైన వస్తువులు ప్రదర్శింపబ డెను.

కార్యక్రమము మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహాద రుగారు ప్రదర్శనమును ప్రారంభించుటతో మొదలయ్యెను. ఈవార్షికమహాసభకుగాను ప్రత్యేకముగ సహకారముకు పూర్వి రచింపబడిన పాటలు ఒకబాలునిచే పాడబడెను. తర్వాత మ హారాజాబహద్దరుగారు సహకారోద్యమము క్రమక్రమాభివృ ద్ధిగాంచుచుండవలెనని యు ప్రస్తుతసభ హైదరాబాదులో ఇటు వంటిసభలలో ప్రథమసభ యగుటచే దానికి అన్నివిధముల ఆ యత్తమై యున్నారని యుచెప్పి సభను ప్రారంభము చేసిరి. అం తట మహారాజాబహద్దరుగారు అత్యవసరమగు యితరకార్య ములుండుటచే వెడలిపోయిరి. వారుబయలుదేరుటకుముందు వా రికి దివాన్ బహద్దర్ యస్. అరవముదయ్యంగారు, యం. వి. యి. (హైదరాబాదు సహకారడొమినియన్ బ్యాంకు అధ్యక్షు లు) పూలమాల వేసిరి. తర్వాతకూడ ఒకఅధికారియగు అన్వా రిగారు మహారాజాబహద్దరుగారు రాష్ట్రమునందుప్పఅభిమాన ముగలవారనియు, ప్రతి ప్రజాహితోద్యమమునందును తప్పని శ్రద్ధగైకొనువారనియు, చెప్పి ఆటువంటివారు సభకువచ్చినం దుకు కృతజ్ఞత జెప్పిరి.

తర్వాత ఆహ్వానసంఘాధ్యక్షులగు పండిత గోవిందరా వు నానాల్ గారు స్వాగతోపన్యాసము చదివిరి.

ఆ ఉపన్యాసము పండిత గోవిందరావుగారు హైదరా బాదు సహకారడొమినియన్ బ్యాంకుయొక్క ఉపాధ్యక్షు లగు యమ్. యం. ఆజం, యం. ఏ. క్వాంటన్, బి. యస్ సి. గారిని అధ్యక్షపదవి స్వీకరించుమని యిరువురు రాష్ట్రములో ప్రా చీనకాలములో ఒకరియగు నేటికాలే పెద్దవారలని చెప్పి రి. లియాకతుల్లాఖాన్, ఎచ్. ఏ. యస్. గారు ఆ ప్రతిపాదన ను బలపరచిరి. కె. తాతాచారి బి.ఏ. బి.ఎల్. గారు బలపరచి నతర్వాత యస్. యం. ఆజం గారు అధ్యక్షత వహించి పూలమా లవేయబడిరి.

పిమ్మట అధ్యక్షోపన్యాసము చదువబడెను.

మధ్యాహ్నము రెండుగంటలప్పుడు విషయనిర్ణయ సభ జరిగెను. చిత్తుతీర్మానములనుపూర్తి చర్చించెను. తర్వాత చిత్తుతీ ర్మానములపై చర్చజరిగినపిమ్మట అంతిమతీర్మానములు ఆమోదిం పబడెను.

సంపూర్ణసమావేశము మరల ౧౫-౩-౧౩౪౪ మంగళ వారము ఉదయము ౯గంటలనుండి ౧౨గంటలవరకును మ ధ్యాహ్నము ౨గంటలనుండి సాయంకాలము ౬గంటల వరకు ను జరిగెను. విషయనిర్ణయసభలో ఆమోదింపబడిన అంతిమతీర్మా నములలో ౨౦ ప్రతిపాదింపబడి ఆమోదింపబడెను. మూడు వ్యాపారతీర్మానములవిషయములో అనుమోదరణ చేసుకను, ప్రతి పాదనను చేయగనచేసి లెక్కవెట్టవలసివచ్చెను. తక్కినవన్ని యు ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

సహకార భీమాకంపెనీకొకదానిని నైజాం రాష్ట్రము నకుప్రత్యేకముగా స్థాపించవలెననియు, బీదలు పొంతయింట్లు కట్టుకొనుటకునోప్పుకుటకై సహకార బ్యాంకు నొకదాని హైదరాబాదు సికింద్రాబాదులలో స్థాపించవలెననియు, స హకారకేంద్రసొసైటీకై ఒకదానిని స్థాపించు అవసరము న్నదనియు వ్యవసాయపనిముట్లను సప్లైచేయుటకై కేంద్ర డిపో నొకదానిని హైదరాబాదులో స్థాపించుటయుంచినదనియు తీర్మానింపబడెను.

రేడియోస్టేషనులలో విందు

కర్నల్ సర్ టెంచ్ గారు తమ ఉద్యోగము చా లించుకొని స్వదేశమున కేగుచుండుటచే వారి గౌరవార్థము నగరు కళాశాలవారు రేడియోస్టేషనులో విందొసంగిరి. వి రులో ... రాజాబహద్దరు ... రెడ్డి గారు ... తో ... రెడ్డితో ... అప్పటికి రెడ్డికాలేజీ ... గారివలన వెల్లియుండిరి. ... తెలుపుచూ వెలిబుచ్చిరి. అప్పటుగూడ ... బడెను.

గాంధీ మహాత్ముడు

నాలుగువారములు మౌనము దాల్చుట.

గాంధీమహాత్ముని మౌనవ్రతమునుగూర్చి శ్రీయుతమహా దేవదేశాయిగారు ౨౪ వతేదిన వార్ధానగరమునుండి ఒకప్ర కటన గావించియున్నారు.

గాంధీమహాత్ముడు ౨౨ వ తారీకు శుక్రవారమునుండి ౧౯ ఏప్రిల్ శుక్రవారము ఉదయము వరకు అసాధారణమైన మౌనవ్రతము చేయనిశ్చయించినారు. అప్పుడువారు గ్రామ పరిశ్రమల ప్రదర్శనమును తెరచుటకును, అఖిలభారతహిందీ మహాసభాధ్యక్షత వహించుటకును ఇండూరుకు పోగలరు.

ఆరెండు పర్యాయములలో, మిగిలియున్న పనులను పూ ర్తి చేయుటకు, ఒకనెలనుండి చూడవలసిన పత్రికలను తిరు గవేయ వలసియుండుట తప్పక మౌనము వహింపకారణమైనదియులేను.

కీ. శే. షేర్వానిగారు

అసెంబ్లీలో కాంగ్రెసుసభ్యులగు మహమ్మదియాఖాను కడెసు షేర్వానిగారు మెనింజైటిస్ జ్వరముచే బాధపడి ౨౧ వతారీకు గురువారము ఉదయమున కీర్తిశేషులయిరి.

షేర్వానిగారికి ౪౩ సంవత్సరముల వయస్సు. వీరు కాం గ్రెసువారిలో ప్రధానులు. అసెంబ్లీలో స్వరాజ్యపార్టీకి చెంది నవారు. నెహ్రూగారి ముఖ్యానుచరులు. షేర్వానిగారు తమ జీవితకాలమెక్కువ కాంగ్రెసు ప్రచారమునందు గడిపినవ్య క్తులు. ౧౯౩౦ సంవత్సరం జెయిలునకుపోయి, మరలివచ్చినపిమ్మట స్వరాజ్యపార్టీతరపున అసెంబ్లీసభ్యులుగనుండి, ఆపార్టీతో బాటు రాజీనామానిచ్చి వచ్చిరి. సంయుక్త రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులుగనుండి, యిటీవల అసెంబ్లీ ఎన్నికలలో పోటీ లేకుండ ఎన్నుకొనబడిరి.

షేర్వానిగారి చావువలన అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీకి తీ రనినష్టము కలిగెను. ఎన్నికలు జరిగిన కొద్దికాలములో శ్రీ శా స్త్రులు, ఘుహార్సత్తి, అధియాకుగారు తరువాత యిప్పుడు షేర్వానిగారివ్వారా బహుట దేశమునకు దురదృష్టము.

దేశమందంతటను సామర్థ్యాతి సభలుజరుగుచున్నవి. దే శనాయకులును, గొప్పప్రభుత్వోద్యోగులునువీరిమరణమునకు వి చారము వెలిబుచ్చుచున్నారు. వీరియాత్మకు భగవానుడు శాం తినొసంగుగాక;

హోలీ బహుమతులు

(స్వ. వి.)

గతబుధవారము హోలీపండుగ సందర్భమున ఒక టాంగా పోవుచుండగా ఒకడు అతనిపై రంగుపిసి చల్లెనట. టాంగావాలాకు కోపమువచ్చి కొరడాకర్రతో ఆరంగుచల్లి నవాని చేతివ్రేలిపై తీవ్రముగ కొట్టెనట. అతనివ్రేలు విరిగె ను. అతడు వాంపల్లి సివిలుదవాఖానాలో చికిత్స పొందు చున్నాడు.

హైదరాబాదునగరములో చార్ కమాన్ వద్ద పన్నెం డుసంవత్సరముల పిల్లవాడొకడు హోలీపండుగనాడు రంగు లుచల్లుచుండ ఒకఅరబు చావూసుపై రంగుచిమ్మలు పడెను. వెంటనే తీవ్రకోపముతో ఆచావూసుగారు తన వాడజంబియా తో ఆ పిల్లవాని అమూల్య ప్రాణము దీసినట్లును తెలియు చున్నది.

బావిలో పడుట

మొన్న రాత్రికాలం సుల్తానుబజారునద్ద నున్న బావిలో ఒక ముసలిస్త్రీయొకతె పదిహేనేండ్లప్రాయపుకుమారునితో ... పడిపోయి యుండెను. ... పడిపోగా కట్టుకుపట్టుకొను బోవుటలో బావిలోపడి మరణించెనని తెలియుచున్నది. ఆ బాలికనుద్ధరించ యత్నించినను ... కలిగినప్రమాదము.

సుంకోపాధ్యాయ అభ్యర్థులకు గాయములు

మ. ఘ. వ. ... గారు ... రాజ్యమునుండి ... నుండి మూడుకోట్లనని యు. ప్రభుత్వపు ముఖ్య మైనపనులు ... చేయుచున్నారనియు తె లియుచున్నది.

క్రొత్త వైస్రాయి ఎవరు?

స్మట్సు సేనాని నియమింపబడునా?

(యునైటెడు)

బొంబాయి, మార్చి౧౮:—

లండనునుండి ప్రైవేటుగవచ్చినవార్తలనుబట్టి ౧౯౩౬ సం౹౹ ప్రారంభములో ఒలింగుడను ప్రభువుగారి ఉద్యోగకాల పరిమితియగునప్పుడే ఎవరిని వైస్రాయిగానియమించుటా యను విషయమున బ్రిటిషుమంత్రివర్గమున ఆలోచనలు జరుగుచున్నవని తెలియుచున్నది.

జనరలుస్మట్సు, దక్షిణాఫ్రికారాజకీయవేత్త, సర్ జాను ఆండెర్సను. బెంగాలు గవర్నరుగార్ల పేర్లు సూచింప బడు చున్నవి.

ఇంగ్లాండులో పార్లమెంటు ఎన్నికలు జరుగనున్నవి. గావున పార్టీలస్థితి అస్థిరమగుటచే, అన్ని పార్టీలచే గొప్పరాజ నీతిజ్ఞుడను విశ్వాసమునుబడసిన స్మట్సుసేనానినే ఇండియాకు పంపవలెనని ప్రభుత్వమువారు దలంచుట సహజము. సర్ హోరుగారు యింకను గాంగ్రెసువారిని ఎట్లైన సంతృప్తిపరచి నూతనరాజ్యాంగవిధానము అమలుజరుపుటకు వారిసహాయము బడయవలెననియే తలంచుచున్నట్లెంచబడుచున్నది. దక్షిణాఫ్రికాసేనాధిపతి మహాత్మగాంధిగారిని స్వయముగా బాగుగ ఎరుగునుగనుకను, గాంధీగారికియింకను ఇండియా రాజకీయరంగమున ప్రధానస్థానముగలదని బ్రిటిషువారు ఎరుంగుటచేతను, యీవదంతి సహేతుకముగ నగపడుచున్నది.

స్మట్సుగారు ఇండియాభారమువహింప యిష్టపడకున్న చో, సర్ జాను ఆండెర్సనుగారు, బెంగాలుగవర్నరు నియమింపబడవచ్చును. సర్ ఆండెర్సను గారు యిటీవల లండను బోయి నపుడు సర్ హోరుగారి ప్రేమకు పాత్రులైరి.

శ్రీశైలం దేవస్థానము

వసంత నవరాత్రి మహోత్సవములు

కోయిలకుంట్ల, మార్చి౧౮:—

వసంతనవరాత్రి మహోత్సవములు,శ్రీశైలం దేవస్థానము నందు ఏప్రెల్ మాసం ౪వతేదీనుండి ౧౨వ తేదివరకును జరుగును. సహస్రఘటాభిషేకములు, లక్ష బిల్వకుసుమార్చనలు,సప్తశతిపారాయణములు, అనుదినమత్సవములు శ్రీశైలంలో జరుప బడును. యాత్రికులసౌకర్యమునకై ఏర్పాట్లు చేయబడియున్నవి. వివరములు కోరువారు. శ్రీశైలందేవస్థాన కార్యనిర్వాహక సంఘాధ్యక్షుడు సి.రామయ్యగారికి వ్రాయవలెను.

మదరాసు పత్రికలు

మదరాసుప్రభుత్వము పరిపాలననివేదిక [౧౯౩౩–౩౪] యందు పత్రికలగూర్చి యిట్లుగలదు:—

(౧౯౩౩సం౹౹ అంతమునకు ౬౩౩వార్తాపత్రికలు ప్రకటింపబడుచుండెడివి. ౧౯౩౪౹౹లఖరికి ౬౭౦వార్తాపత్రికలుండెను. ఇందు ౧౮౯ మదరాసునగరమునందు, ౧౧౦ యితరతావులందు, ౧౪౧ దక్షిణ ఇండియాయందు వెలువడుచున్నవి. ౫౦ పత్రికలు ఇంగ్లీషు, ౧౧౪ తమిళము, ౪౫ తెలుగుపత్రికలు ౧౬ మళయాళం, ౧౫ కన్నడము, ౧౩ ఇతరభాషలవి. ౩౯ రెండుకాక ఇతరభాషలవిగలవు. ముఖ్యనగు పత్రికలన్నింటికి ఉచితమగు రాజకీయాభిమానము ఏర్పడి యున్నవి.)

„హిందూ"పత్రిక ప్రభుత్వవిధానమును విమర్శించుట యందు యింతకుమిత్రముగ నైనను, కఠినముగ చేయుచున్నది. ఇండియను ఎక్స్ప్రెసువిమర్శ తీవ్రతరత్వ లేనుగాని, ఓ ర్జేకమతిగ్గిన జస్టిసుపత్రికపేర్ల మార్పుకొని యందు యింతకు సంతోషించెను, దినదినాభివృద్ధినొంది హాకీసెనసేమించుకొనెను. లేబరు లైట్సుఅనుపేరున సోషలిస్టు వాద ప్రచారముచే యుపత్రిక యొకటి ఈవత్సరము వెలయుచున్నది. రాజకీయోద్యమ గు „హిందూ"పత్రిక మదరాసులో ఆర్టోబరుమాసమున ప్రారంభమయ్యెను.

శ్రీరామచంద్రమూర్తి జలగండమును తప్పించుట

గురికళ్ల శేషయ్యగారి స్వానుభవము

నరసాపురం మార్చి ౧౪

పశ్చిమగోదావరిజిల్లా నరసాపురంలో ఆయుర్వేద డాక్టరు శ్రీయుత వారణాసి రామేశ్వరరావుగారి బావమరదిగురికళ్ళ శేషయ్యగారు స్వగ్రామమగు పెనుమదంనుండి యీనెల ౧౧వతేదీ వుదయమున నరసాపురంవచ్చి కామేశ్వరరావుగారి గృహమున భుజించి వరల పెనుమదంవెళ్ళుటకు బయలుదేరిరి. రావుగారు శేషయ్యగారికి కొన్నిమల్లెమొగ్గలను ఆగరువత్తులు యిచ్చినవాటినిచ్చిరి. శేషయ్యగారువారుయింకొలము ౬గంటలవరకు నరసాపురంలోనేవుండి అంతర్వేది వెడలుటకు గోదావరిలో పడవమీద బయలుదేరిరి. రాత్రి ౧౧ గంటలకు పడవగుడిమూల రామేశ్వరంరేవు సమీపమునకు వెళ్లెను. అచటపడవ ఒకప్రక్కకు ఒరుగగా, శేషయ్యగారు గోదావరిలోపడిపోయిరి. అదిచాల లోతైనప్రదేశము. పడవవారు పడవనునడిపించుకొనిపోయిరి.

అపుడు కోదండపాణియగు శ్రీరామచంద్రమూర్తి యిరువదియేళ్ళవయసువానివలె దివ్యవస్త్ర గంధమాల్యభూషణ భూషితుడై శేషయ్యగారికి గొప్పప్రకాశముతో కనబడి ఎడమచేతిమీదను బాణములచే నిలువబెట్టెను. అంతలో అకస్మాత్తుగ తడిసినశేషయ్యగారిబట్టలు పొడిబట్టలయినవి. శ్రీరామచంద్రమూర్తి ఒకవిమానముపయిని శేషయ్యగారిని కూర్చుండబెట్టుకొని అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి దేవాలయములో ధ్వజస్తంభమువద్దదింపిరి. శేషయ్యగారు తెచ్చిన మల్లెపువ్వులను ఊదువత్తులనుయిచ్చిరి. శేషయ్యగారు గుడిలోనికివెళ్లి భగవంతునిదర్శించి పుష్పాదులను సమర్పించి పూజమగియువరకునుండి రాత్రి౧౨గంటలపుడు ఈవలకువచ్చిరి. అపుడువరల రామచంద్రమూర్తి అయనను ఆ సూర్యాలుమాస్టరుగ నున్న ఒకఆచార్యులగారి యింటికితీసికొనివెళ్లి అంతర్ధానమైరి. శేషయ్యగారు ౧౨వతేదిరాత్రి వారియింటనుండి మరునాడు ఉదయమున బయలుదేరి ఆనాడు మధ్యాహ్నమునకు నరసాపురంచేరి ఒక సోడాదుకాణమువద్ద మరుండి నిద్రపోయిరి. యపుడు శ్రీరామచంద్రమూర్తి వారల వీపుమీదతట్టి కామేశ్వరరావుగారి యింటికి పొమ్మనిరి. మధ్యాహ్నము ౩ గంటలకు శేషయ్యగారు రావుగారింటికివెళ్లిరి. శేషయ్యగారివిరీతిగా శ్రీరామచంద్రమూర్తి జలగండమునుండికాపాడెను. శేషయ్యగారి యెడమచేతిమీదను ఎడమతొడమీదను బాణములుగ్రుచ్చిన గాయములు కాను గానున్నవిగాని చీము రసి మున్నగునవేమియు లేవు." కే. వి. రావు ప్రిన్సిపాలు, శారదాభోను హైస్కూలు ట్యూషను వారు వ్రాయుచున్నారు.

[ఆంధ్రపత్రిక]

గుంటూరుజిల్లా తెలగ మహాజనసంఘ సమావేశము

గుంటూరు మార్చి ౨౩:—

గుంటూరుజిల్లా తెలగసంఘసమావేశము ౧౦–౩–౩౫వ తేది మధ్యాహ్నము ౩ గంటలకు గుంటూరులోని శారదానికేతనహాలులో శ్రీయుత బుధవినయరావుగారి అధ్యక్షతను జరిగెను, జిల్లాలోని పలు తావులనుండి సభ్యులువచ్చిరి.ఈదిగువ వారిని కార్యనిర్వాహకులుగా నెన్నుకొనిరి.

అధ్యక్షులు శ్రీ. పరాలకోటయ్యనాయుడు. అడ్వొకేటు [తెనాలి]

ఉపాధ్యక్షులు. అకుల శ్రీపతినాయుడు వకీలు [గుంటూరు]

తోటకోదండరామనాయుడుగారు [వేటపాలెం]

కార్యదర్శులు. శ్రీరం వెంకటసుబ్బారావుగారు ప్రధానకార్యదర్శి [గుంటూరు]

పసుపులేటి సత్యనారాయణరావుగారు

కోలాధికారి పల్లిరెడ్డి రాఘవయ్య నాయుడుగారు అడ్వొకేటు [గుంటూరు]

కల్తీనెయ్యి అమ్మకము

కేసులు పెట్టుట

ఇటీవల నేతిలోను, నూనెలోను కల్తీచేసి అమ్ముచున్నారని మునిసిపాలిటీవారు గ్యాండీపరీక్షమూలమున నిర్ణయించిన కాకినాడలోని వర్తకులపై కేసులుపెట్టి వర్తకులకు ౬౦ లేక ౬౫ రూపాయిల జుర్మానావిధించిరి. అందుకై ౧౩వ తేదీ మేనెల వర్తకులందరు సభజరిపి పట్టెటూళ్లనుండి వచ్చు నేతిని కనుక తెలిసినంతవరకు బాహ్యదృష్టికి మంచినెయ్యికనబడినచోనే అమ్ముచున్నామనియు, మునిసిపాలిటీవారు గ్యాండీ పరీక్షచేసి నేతిలోవచ్చినకుర్రాక్స్యు. పంద్రొవ్వులేక మరేదో కలిసియున్నదని శిక్షించుట అన్యాయమనియు మునిసిపాలిటీవారు పట్టెటూళ్లనుండి వచ్చిన నేతిని మొదట పరీక్షించి వర్తకులకిచ్చే యేర్పాటుచేసి ఇట్టిచర్య తీసికొనుట న్యాయమనియు తీర్మానముచేసిరి. అట్టియేర్పాటుచేయక కేసులుపెట్టుచున్నట్లయితే ౧వ ఏప్రిల్ నుండి కాకినాడలో నెయ్యినూనెలు అమ్ముట మానుదుమనియు తీర్మానము అలోగలను.

యానాదులసభ

ఈనెల ౧౬వతేదిని నెల్లూరు తాలూకాలోని సర్వేపల్లి గ్రామమున నెల్లూరుజిల్లా కలెక్టరుగారి భార్య శ్రీమతి వుడుహావుసుగారి అధ్యక్షత కింద జరిగినది,

యానాదులు నిమ్నజాతులలోను మిక్కిలి నీచులుగా భావింపబడువారు. వీరు యిటువంటిసంఘములు పెట్టుకొనిన పుటినుండి గ్రామాధికార్లవద్ద వెట్టిచేయుట, పోలీసువారివద్ద వెట్టిచేయుట తొలగినవనియు, సి. టి. యాక్టు తొలగింపవలసినదనియు, యిండ్లకు స్థలముల నిప్పించవలసినదిగా సభలో చెప్పుకొనిరి.

అధ్యక్షురాలు యానాదుల క్రొగుడు మానినందులకు వారిని అభినందించుచు వారికిగలకష్టములను తొలగించి వారి యభివృద్ధికై సహాయపడెదనని వాగ్దానము చేసిరి,

బుద్ధగయ దేవాలయపు బిల్లు

హిందువుల అసమ్మతి

గయా, మార్చి ౧౯:—

బుద్ధగయా దేవాలయపుబిల్లుచట్టమైనచో, బుద్ధవిగ్రహ ఆలయాలములలో కొందరుగా భావించుచు హిందువులారాధించుచున్న పూజలకు, మహాబోధివృక్షమువద్ద హిందువులుపిండములసమర్పించుటకును అనవసరమగు ఇబ్బందియేర్పడును. గావున ఆబిల్లునుచట్టముగా నొనరింపరాదని శాసనసభ్యులగుఎస్. కె. సిన్హాగారధ్యక్షతక్రిందజరిగిన హిందువులసభలో తీర్మానింపబడెను.

అసెంబ్లీసభ్యులను, సభాయుక్తులను వైస్రాయిని, ఈబిల్లును అంతటితో ముగింపచేసి చట్టమొనరించు యత్నములను మానుకొనవలెనని ఈసభవారు తీర్మానించిరి.

తొమ్మిదిమంది కార్యనిర్వాహకసభ్యులు ఎన్నుకొనబడిరి

జిల్లాయందంతటను ప్రచారముసలుపుటకు ౧౫మంది గల ఒకసంఘమును ఏర్పరచిరి.

విద్యానిధి నిమిత్తం యీ సంవత్సరాంతములోగా సుమారు ౧౦౦౦రూపాయిలు వసూలుచేయుటకును గుంటూరునందు విద్యార్థి వసతిగృహమును నెలకొల్పుటకును తీర్మానించిరి.

కొలదికాలములో తెలగపత్రికను యీసంఘము తరపున ప్రచురించుటకు తీర్మానించిరి.

జిల్లాలోని తెలగ మహాశయులెల్లరును ఈసంఘమున సభ్యులుగాచేరి సంఘమునకు అన్నివిధముల తోడ్పడవలెనని కోరుచు తీర్మానించిరి.

[ఆంధ్రపత్రిక]

నిద్రనుండి లేచుట

కొత్త వెంకటనారాయణగారు

ప్రతివ్యక్తియు ఆయుఃపరిపాలనార్థము బ్రాహ్మ ముహూర్తమునందు మేల్కొనవలయును. బ్రాహ్మముహూర్త మనగా రాత్రి కడపటియామమునందు రెండుగడియల తరువాతరము (రమారమి ౪ గంటలు) ఇత్యాదియే బ్రహ్మజ్ఞానాధ్యయనాదులకు యోగ్యమగునయుము. ఇయ్యది శాస్త్రోపదిష్టము. ప్రతిమనుష్యుడు సర్వసాధారణముగ తన సంసార పోషణార్థమై దినమంతయు అనేక కార్యములయందు నిమగ్నుడగును. సాయంతనము గృహమునకేతెంచును. తనుపరిశ్రాంతినందును. నిద్రయనునది ఇంద్రియములకు చక్కని విశ్రాంతి గల్పించును. బుద్ధి బహుసునిశితముగా యేకాగ్రత వంతటకు అవకాశము గల్గియుండును. బ్రహ్మముహూర్తమందలి ప్రత్యూష పవనాంకురములు వికాసము గల్పించును. ప్రశాంతియు ప్రశాంతముగానుండి ఆదేశములగల్పించి ఆరోగ్యము సత్యగుణాధిక్యతను గల్పించుటకు సమర్థమైయుండును గాన ఆటేసమయమున లేచుట మనవిధ్యుక్తము.

ఆటేసమయమున పక్కపైనుండి లేవవచ్చునా? అను తలంపు సాధ్యములకు కలదు. అది బహుసులభసాధ్యము. ఎట్లన? అన్నిశక్తులకన్న మించినది ఆత్మశక్తియని మరమెరుంగని [illegible] ఆత్మశక్తి సర్వార్థసాధనము. అది యనాసరసాధనము. [illegible]

[illegible]

…ష్టసముద్రము తరింపజేయువాని, అట్టివారలకు కృతజ్ఞతచూపని మనజన్మస్వార్థ మనజ్ఞానము మిథ్యావాదము. వారి అనుగ్రహముతో మనదివ్యశక్తి ప్రతాపములను సాధించగలుగుదుము.

౧౩౪౪ ఇస్ఫందారు నెల ప్లేగు నివేదిక

౧

ఈనెలలో హైదరాబాదునగరములోను, పరిసర గ్రామములలోను ౧౦మందికి ప్లేగుతగిలెను, ౫౯ మంది మరణించిరి. ౧౦మంది యితరచోట్ల ప్లేగుతగిలి హైదరాబాదుకువచ్చినవారు. పరిసర గ్రామములలో ౧౬మందికి ప్లేగుతగిలెను. ౧౦మంది మరణించిరి. పురపాలకసంఘమువారి సరిహద్దులలో ౨౧చోట్ల ప్లేగు తగిలియుండెను.

గతఅయిదేండ్లలోను యిస్ఫందారు నెలలో ప్లేగు తగిలినవారి యొక్కయు, అందుచే మరణించినవారియొక్కయు సంఖ్యక్రింద యివ్వబడుచున్నవి:—

		తగిలినవారు	మరణించినవారు
౧౩౪౦	ఫసలీ	౪౧౬	౨౩౬
౧౩౪౧	,,	౧౧	౩
౧౩౪౨	,,	౪౫౨	౨౩౨
౧౩౪౩	,,	౩౩	౫౧
౧౩౪౪	,,	౯౦	౫౯

ప్లేగులాబొరేటరీ పరిశోధనాలయములో ౪౬౩౩౧ యెలుకలు పరీక్షించబడెను. వాటిలో ౧౦౫ ప్లేగుతగిలినవిగ తేలినవి.

[illegible] ఎలుకలను, [illegible] బోనులను రోపయోగించి [illegible] యెలుకలు సజీవములుగ పట్టుకొనబడెను. [illegible]

[illegible]

…పురోగమాత్రమే చేయబడెను. [illegible] యెలుకలబొందలు త్రవ్వబడెను. [illegible] యెలుకలు సజీవముగ పట్టుకొనబడెను. [illegible] బావులు ఫ్లైయితో శుద్ధిచేయబడెను.

ఇస్ఫందారునెలలో యీరాష్ట్రమందలి ౧౨జిల్లాలలో ప్లేగురోగెను. ఈరోగము [illegible] మందికి తగిలినటులను, [illegible] మంది మరణించినటులను రిజిష్టరులలో వ్రాయబడినది. ప్లేగుతగులకుండ తప్పించుకొనిన జిల్లాలు ఔరంగాబాదు, పర్భణి, వరంగల్లు, కరీంనగరము ప్లేగుతగిలిన ప్రదేశములలో [illegible] మందికి టీకాలువేయబడెను.

ఇస్ఫందారు ౧౩౪౪ ఫ. మలేరియానివేదిక

౧౩౪౩ వ ఫసలీలో అఖరుఆగు ఉరుయంలో మలేరియాను నిరోధించుటకై యత్నమేమియు చేయబడలేదు. ఆ కాలములోను హైదరాబాదునగరమందలి ముఖ్యములగు ౫ ఆసుపత్రులలో సరాసరినెలంగి [illegible] మంది మలేరియాచికిత్సకై వచ్చుచుండిరి. తర్వాతరెండుసంవత్సరములలో మలేరియా నిరోధమునకై ప్రయత్నములు చేయబడెను. ఇంతప్రయత్నము చేసినతర్వాత యిపుడు ఇస్ఫందారు౧౩౪౪నెలలో పైచెప్పబడిన ఆసుపత్రులలో సరాసరినెలంగి [illegible] మందిమాత్రమే మలేరియాచికిత్సకై వచ్చుచున్నారు. ఈఆసుపత్రులకు వివిధ రోగముల చికిత్సలకై వచ్చువారి మొత్తముసంఖ్య పూర్వముకంటె రెండింతలయినది.

[illegible]

వార ప్లేగునివేదిక

ప్లేగు

[illegible]

[illegible]

గ్రంథాలయాభివృద్ధి

(వసంతుడు)

మాసంఘమువారు చెప్పకుండగనే వెళ్లినాయకుడా అని ఎప్పుడువిచారిస్తుండే వాణ్ణి. [illegible] కలిగెను. ఎప్పుడదేశోద్ధరణకును సేవాకసభకు వెళ్లినట్లుండెను. అచ్చటమాసంఘాధ్యక్షుడు అగు. [illegible] క్రిందివిధము గ ఉపన్యసించును;

విద్యాభిమానులారా! భారతమాతప్రియ నందనులారా!

మనమెల్లరము విద్యనేర్చుకొని యేవిజ్ఞానవంతులమగుచున్నాము. కేవలము పాఠశాలలలో చదివినపఠనము గ్రంథములే విజ్ఞానము కలుగజేయువని నేజెప్పజాల. కొన్ని శాస్త్రగ్రంథములు, కావ్యములు, నవలలుమాస, దైనికపత్రికలు మొదలయినవి మాచుట విజ్ఞానార్జనమునకు తల్లివేరువంటిది. ఒకవ్యక్తి బహుగ్రంథములవెలను భరించి తెప్పించుట దుర్భరమయ్యె గ్రంథ పఠనతృష్ణవస్థిలో నున్నప్పుడే [illegible] గ్రంథాలయవి యనునుప్రవేశపెట్టినాడు. ఆయనగారి ఆలోచనకు ధన్యవాదనములు గ్రంథాలయములు అభిమానులవలననే పోషింపబడుచుండును, మాకచందాలు కొన్ని విరాళములు కొన్ని ఇలాంటిపరిస్థితుల తోడనము గడుచుచున్నది. కొందరభిమానులు చందాధనమిచ్చుటకు మాసములకొలము గడుపుచున్నారు. [illegible]

[illegible]

[illegible]	[illegible]
[illegible]	ముఖ్యం-౨-౦
[illegible]	౨-౩-౦
[illegible]	౨-౦-౦

[illegible]

సంగీత ప్రభావము

సంగీతమునకు తక్కినకళలకులేని అప్రాకృతశక్తి కలదని శాస్త్రకారుల మతము. పురాణములు కూడ సమతము నే దృష్టాంతీకరించినవి. ఆంజనేయులు పాడుచుండినప్పుడు శిలలు సహితము ద్రవించుచుండినట్లు వర్ణించబడినది. శ్రీకృష్ణుడు గోపపరివేష్టితుడై వేణువూదినప్పుడు యమునానది పొంగినట్లు భాగవతములో గలదు. ఆర్ఫియస్ అను గ్రీకుగాయకుని వీణావాద్యమునకు చెట్లు, కొండలు నృత్యము సేయుచుండెడివట. నాగరకవ్యలు గానము చేసినప్పుడు, తారలు నుత్తేక్కినభవనము లవలె గగనవీధులలో విచ్చలవిడిగ విహరించినట్లు షేక్స్పియరు మహాకవి కూడ వర్ణించినాడు. ఇటువంటి కథలు కూడ సమస్త్రము నే వెలిపుచ్చుచున్నవి. ముత్తుస్వామిదీక్షితారు మేఘరంజని రాగమును బాడినప్పుడు వర్షము కురిసినట్లు ఒక ఐతిహ్యము కలదు. త్యాగరాజాచార్యుడు శ్రీరామపదమును గీర్తించినప్పుడు నిద్రనుండి మేల్కాంచినవానివలె నొకశవము లేచినట్లు చెప్పుదురు. అక్బరుకాలములో తాన్సేనుఅను గానవిద్యాధికుడు రాత్రికముచితమైనరాగము పాడినప్పుడు పగలు రాత్రిగ మారినదట. ఇట్టిగాథలనేకము కలవు.

* * *

ఒకనాడు నారదులవారు మహాదేవుని యొద్దకు వచ్చి, తాను సంగీతవిద్యాపారంగతుడనని గర్వముతో బల్కెను. "ఎటులైనవో, నాయొందుననిలచి పాడుము, నీశక్తిని బరీక్షించెదను" అని మహాదేవుడాజ్ఞాపింప, నారదుడుతనవిద్యను బ్రదర్శించెను. అంతట మహాదేవుడు వీనిగర్వమునడంచుటకు, వీనిని దేవలోకమునకు దోడ్కొనిపొమ్మని మహావిష్ణువుని గోరుటచే, నుభయులును స్వర్గమునకరిగిరి. వీరు వచ్చుసరికి చ్చట గొందరుదేవతలును, దేవతాస్త్రీలును వికలురైపోయిన తమ యంగములను జూచుకొనుచు విలపించుచుండ, ఇదియేమి యని నారదుడు ప్రశ్నించెను. "మేము మహాదేవుడు సృష్టించిన రాగరాగిణులము. నారదముని క్రమముగ బాడనప్పుడు మాయంగములు విరిగిపోయినవి. మాకు మహాదేవుడు లేక పరిగణితముపొందిన గానవిద్యాంసుడైనను క్రమముగ బాడినగాని, మాయంగములు తిరిగిచక్కబడుట యసంభవ" మని వారుచెప్పిరి. పిమ్మట మహాదేవుడే ప్రత్యక్షమై, వారి యంగములు తిరిగిచక్కబడునట్లు పాడుమని వారుకోరెను. కాని నారదుడు లజ్జితుడై తలవంచుకొనెను. పిమ్మట కర్తవ్యమెంచి శివుడు, రాగరాగిణులను బాడించెను. వారియంగము లంతియు తిరిగి యథారూపమును బొందెను. నారదుడు తనవినయమై సరస్వతీప్రసాదమునకు మొక్కె. ఆమెయే, గానవిద్యకధిష్ఠాత్రి యని ఒప్పుకొనెనట. ఈ పురాణము కూడ సంగీతవిద్యాప్రభావమును చెప్పకయే చెప్పుచున్నవి.

* * *

గోపాలనాయకునకు ఒకవాతీజాత్యునిగూర్చి ఒకవిచిత్రమైన కథకలదు. ఇతడు గానవిద్యయందు మహావిద్వాంసుడు. పదమూడవశతాబ్దములో అల్లాయుద్దీను షామహాదక్షిణదేశమును ఉత్తరహిందూస్థానముతోడ సంయోగించి యుండినట్లుకనుపెట్టి; దక్షిణవిద్వాంసుల నెందరినో తనరాజధానికి పిలిపించుకొనెను. ఆకాలమున గోపాలనాయకుని పేరు జగద్విఖ్యాతిగాంచియుండుటచే అల్లాయుద్దీను వానిని తనదర్బారునకురప్పించి, సన్మానించుటకు నిశ్చయించుకొనెను. కాని ఆస్థానగాయకుడగు అమీరుఖుస్రూ ఈర్ష్యవహించి, గోపాలనాయకునెటులైనను పరిభవింపకమునకట్టె అల్లాయుద్దీనుకు మరొప్పిదలుగావించెను. అల్లాయుద్దీనును వానిమాయలకులోబడి గోపాలనాయకుని వంచించుటకైనను లేక శిక్షించుటకైనను ఒడంబడెను.

* *

ఒకనాడు గోపాలనాయకుని పాటకచ్చేరి యేర్పాటు చేయబడెను. అల్లాయుద్దీను తనయాస్థానగాయకుడైన ఖుస్రూను సింహాసనముక్రింద దాగుకొనిచేసి, గోపాలనాయకుని పాడుమని [illegible] గోపాలనాయకుడెంతటనే యుశీరి గా [illegible] ఒక యపూర్వగీతమును బాడెను. మెచ్చి, [illegible] [illegible] నగరమున నానిరిసిపాటతో ఉన్నాయి అను పేరున మిత్రము. [illegible] యుప్పుడు ఉరోటి ఉవత్సరము తలయో [illegible] "మాదజను" పత్రిక మదరాసులో [illegible] రంభమయ్యెను,

మనుయధారీతిని బాడెను అల్లాయుద్దీనువిస్మితచిత్తుడై గోపాలనాయకుని మోసమువిజూచి పరిహసించెను

* * *

కానిగోపాలనాయకుడు తొణకలేదు. ఒకయుంగరమును దీసి, ఇదియదిమాయున ఖుస్రూను ప్రశ్నింప, నాయుంగరము ఎచ్చటనున్నదని ఖుస్రూప్రశ్నించెను. "నిన్నటి సభలో నెవరో పాదుషా సింహాసనముచాటున దాగుకొనియుండిరి. నేను బాడినఅనంతరము, ఒకయుంగరము సింహాసనముక్రిందనుండి దొర్లుకొనుచు పాయొద్దకువచ్చెను. బహుశః రాణియే యామనుగుచుండి. నా గానమునకు మెచ్చి, యీయుంగరమును బాటతోషికముగ విసరియుండునని తలచితిని. కాని ఇంతలో బోయిమాచునప్పటికి ఆయుంగరము పై నపేరు చెక్కబడియుండెను. అక్కడదాగుకొనునది నీవేఅయివుండునని గ్రహించితిని. ఈయుంగరమే నీచేతినుండిజారి నాకడకు దొర్లివచ్చినది. ఇందుమూలమున నీమోసము నాకు తెలిసినది" అని గోపాలనాయకుడు సమాధానము చెప్పెను.

కాని ఖుస్రూయెటులైనను గోపాలనాయకుని జయింపవలయునని పట్టుపట్టెను. ఒకనాడు వానిచే దీపకరాగమును బాడింపుమని అల్లాయుద్దీనుచే ఉత్తరవు చేయించెను. ఆరాగముపాడినయెడల, గాయకుని శరీరమునుండి జ్వాలలెగసి దగ్ధముచేయును. ఆపాటను బాడించవలదని గోపాలనాయకుడెంతవేడినను, అల్లాయుద్దీను సమ్మతించలేదు. అంతట గోపాలనాయకుడు, యమునలో నిలుచుండి, దీపకరాగమును బాడనారంభించెను. వెంటనేయమునలోనీరు సలసలకాగి, తెల్లటి నురులిడెను ఇకమైనను పాట నాపించవలయునని గోపాలనాయకుడు బ్రతిమాలుకొనెను. కాని అల్లాయుద్దీను వినలేదు. అంతట గోపాలనాయకుడు దీపకరాగమును ప్రస్తరించి, ముగించుసరికి వానిశరీరమంతయు దగ్ధపటల మయ్యెను. గోపాలనాయకుడు, కీర్తిశేషుడయ్యెను. ఈకథకూడ సంగీతప్రభావమునే స్పష్టపరచుచున్నది.


— కృష్ణాపత్రిక.

ZANDU Pharmaceutical Works Ltd. Bombay, 23

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిల భారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానింపబడినవి.

అన్ని రకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమం దంతటను బహుళముగా వాడబడుచున్నవి.



ద్రాక్షాసవము

నరములకు బలమిచ్చు రుచిగలపానీయము శ్వాసకోశములకు బలమిచ్చి దగ్గు ఆయాసము మలబద్ధము తొలగించును. త్రాగుడుయొక్క అలవాటులను తొలగించును.

౧౪ పౌను బి. జి. రు ... ౬-౦
పౌను బి. జి. రు ౧-౯-౦
పౌను బి. జి. రు ౦-౧౪-౦



మలేరియా మిక్చర్

చలివిడుపు జ్వరములకు గొప్పనివారిణి కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును, ప్రతిఖురాకును గుణమివ్వగలదని గ్యారంటీ నిచ్చుమందు.

౧ బుడ్డి బి. జి. ౦-౧౩-౦
వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

కేసరీ జీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము వీర్యమును పుష్టిపరచి బలమును ఉత్సాహమును జేయును పత్యములేనిమందు క్షయ మొదలగు వ్యాధులకు అద్భుతనివారిణి.

౧ పౌను బి. జి. రు. ౫-౦-౦　౪ పౌను బి. జి. రు. ౨-౧౨-౦　౦|౦ పౌను బి. జి. రు. ౧-౯-౦

ఏజంట్లు:— **డోండే బ్రదర్సు**　　**యన్. కే. బెగ్గి**
జ్యోతిష మహోపాధ్యాయ మరియు ఆయుర్వేదశాస్త్రి
రెసిడెన్సి　　గౌలిగూడచమన్, హైదరాబాదు (దక్కన్)

సోల్ ఏజంట్లు:— ... ... **డి. జె. పారెఖ్ అండ్ కో**
జుమ్మామసీద్ వద్ద సికింద్రాబాదు (దక్కన్)

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్ హైదరాబాదు

(స్థాపితము 1923)

హెడ్డాఫీసు :— మచిలీబట్నం
బ్రాంచీలు :— బెజవాడ, ఏలూరు, కాకినాడ
సబ్ ఆఫీసులు :— రాజమండ్రి, సామర్లకోట

సీజన్ డిపాజిట్లు

౧౯౩౫ సంవత్సరము జనవరి ౧ వ తారీఖునుండి సీజన్ డిపాజిట్లు (అనగా ఆరునెలలకు తక్కువ వాయిదాగలవి) నూటికి ౩౪ వడ్డీచొప్పున పుచ్చుకొనబడును. వివరములు హెడ్డాఫీసులకుగాని బ్రాంచిఆఫీసులకుగాని వ్రాసిన పంపబడును.

రు ౫౦౦౦ లు మించిన మొత్తములకు రెండుసంవత్సరములకు, సంవత్సరమునకు నూటికి రు ౪ లు చొప్పున వడ్డీ యివ్వబడును.


సుల్తాను బజారు
హైదరాబాదు
19—1—35　　ఏజంటు

శ్రీలక్ష్మీ పండ్లపొడి

యీపండ్లపొడి పండ్లనుపరిశుభ్రము చేయుటయేగాక అన్ని వ్యాధులుపోగొట్టును, నొప్పులు, వాపులు, చీముకారుట వగైరాలకు చాలామంచిది. అన్నిచోట్లనుదొరుకును, ఖారా మీఠా, రెండుతరహాలువున్నవి. పొట్లం ౧క. ఒకఅణా ఒకసారివాడినమీకేతెల్యును, పి. యల్. నారాయణ్ అండుకో. సోలుయేజంట్లు, అందు కమీషన్ యేజంట్లు. త్రూపుబజారు, హైద్రాబాదు.

భగవాన్‌లాల్ నారాయణ్ జీ అత్తరు వ్యాపారము
మచిలీకమాన్ హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు అగరుబత్తీలు కుంకుమపూవు చాయిసబ్బులు జర్దా మొదలగునవి అమ్మబడును.



మావద్ద అమెరికాదంతములు శ్రేష్ఠమైనజర్మని హిందోలైట్ ప్లేటులో నూతనపద్ధతిగా తయారుచేయబడును. ఒకసారి కట్టించుకొనిన తమజీవితకాలములో తిరిగికట్టించుకొన అవసరములేదని గ్యారంటి యివ్వగలము.

పండ్లనొప్పులు, పుచ్చులు, నోటిదుర్గంధము, ఔషధములచేతను యింజక్షన్ లిచ్చి అద్భుతముగా నివారణచేయగలము. పేదసాదలకుతగు రీతిని చార్జిచేయబడును.

డాక్టర్. ఆర్. యస్. దుర్గయ్య, దంతవైద్యులు
దవాఖాన-విక్టర్ అండుకో,
సుల్తాన్‌బజారు హైదరాబాదు-దక్కన్

తిల—ఇ—అజీబ్

ఇది జ్ఞాపకశక్తిని చాల వృద్ధిచేయును, బలహీనతను పోగొట్టును, పురుషత్వములోగల లోపములనన్నిటిని బోగొట్టును, పురుషాంగమునకు శక్తినిచ్చి గట్టిగాజేయును. దీనినిఉపయోగించిన మొగటిరోజే గుణమగు పడును.

ఫరసీసా ౧కి రూ ౩ లు

గుల్షన్ బహార్‌ఏజన్సీ
సాబ్యాలా సంస్థానము

గోలకొండపత్రికా ప్రచురములు

ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంక్షిప్తరామాయణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
[illegible] (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
[illegible]	0-1-0
[illegible] చరిత్ర	0-2-0
[illegible]	0-2-0
[illegible] 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు „	2-0-0

నోటు:—హిందువులపండుగల ప్రతులు ఖర్చైపోయినవి.

REG. No. H. 45 Reg. No. M. 2185

AMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy